స్థాపితము 1926 రిజిస్టర్ నెం ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమ రెడ్డి ఎమ్. ఏ.

సంపుటి: 14 సంచిక: 188 :: హైదరాబాద్, మంగళవారము 18 - 7 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

101468

కోటి కాంతి సంవత్సరాల దూరంలోఉన్న తేజోరాశి ఛాయాచిత్రం!

సింఫెరోపాల్, జూలై 17

క్రిమియా లోని నాచ్నీ దగ్గర ఏర్పాటుచేయబడిన యూరపు అంతట్లోకి పెద్దదైన దర్పణ దూర దర్శిని సహాయంతో మనకు కోటి కాంతి సంవత్సరాల దూరంలోఉన్న ఒక తేజోరాశి ఛాయా చిత్రం తీయబడింది.

ఈ ఛాయా చిత్రం తీయబడటంతో సోవియట్ ఖగోళ విజ్ఞానశాస్త్రజ్ఞులకు మెదురవుతున్న అనేక సమస్యలు పరిష్కారం కాగలవని ధ్రువపడుతున్నది.

బెర్లిన్ సమస్యపై విదేశాంగ మంత్రుల సమావేశం

వాషింగ్టన్, జులై 17: బెర్లిన్ సమస్యను గురించి సమాలోచించుకోడానికి పాశ్చాత్య విదేశాంగ మంత్రుల సమావేశం జరిగే అవకాశం ప్రస్తుతం పరిశీలనలో ఉంది. అయితే ఇంకా నిర్ణయం గైకొనబడలేదని స్టేట్ శాఖ నేడు తెలిపింది. ఈసమస్యపై మూడు పాశ్చాత్య రాజ్యాలూ యీవేళ మాస్కోలో తమ ప్రభుత్వాల నోట్‌లను రష్యాకు అందజేశాయి. పశ్చిమ బెర్లిన్‌పై తమహక్కులను రాకపోకల సౌకర్యాలను ఈ రాజ్యాలు పేర్కొంటూ జర్మనీ శాంతి సంప్రదింపులకు తాము సిద్ధమేనని యీపత్రాల్లో తెలిపాయి. అయితే రష్యా పెట్టే నిబంధనల క్రింద సంప్రదింపులు పనికిరావని తెలుపబడింది.

ప్రజాప్రతినిధి సంఘాలచే అధికార వికేంద్రీకరణకృషి పరిశీలన

పంచాయత్ రాజ్ కునిర్ణీతస్థాయికల్పించేందుకైరాజ్యాంగసవరణ



సమాజాభివృద్ధి వ్యవహారాలశాఖలు నిర్వహిస్తున్న రాష్ట్ర మంత్రుల సమావేశాన్ని జూబ్లీహాలులో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రారంభించారు. వేదికమీదఉన్నవారు కేంద్ర మంత్రి శ్రీ ఎస్.కె.డే, రాష్ట్ర ప్లానింగ్ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి

అవసరంఉండదని రాష్ట్రసమాజాభివృద్ధిమంత్రుల సమ్మేళనములో శ్రీ ఎస్. కె. డే స్పష్టీకరణ

హైదరాబాదు, జులై 17

పంచాయత్ రాజ్ సంస్థల కొక నిర్ణీత స్థాయిని కల్పించేందుకై రాజ్యాంగాన్ని సవరించే అవసరము ఉండదనీ అవసరమైతే వివరణద్వారా స్థాయినిర్ణయం జరుగవచ్చుననీ నేడిచట ప్రారంభమైన రాష్ట్రసమాజాభివృద్ధి మంత్రుల రెండురోజులసమ్మేళనమున కధ్యక్షత వహించిన కేంద్ర సమాజాభివృద్ధి మంత్రి శ్రీ ఎస్. కె. డే అన్నారు. పంచాయత్ రాజ్ పథకాన్ని వ్యతిరేకించే శక్తులపై తగు చర్యలు తీసుకోవాలనీ ఉపేక్షించరాదనీ కూడా శ్రీ డే రాష్ట్రప్రభుత్వాలకు సూచించారు.

రాజ్యాంగములో పంచాయత్ రాజ్‌కు సంబంధించిన అంశాలను విస్తృతీకరించుటకు అవకాశం యున్నదని, కనుక అట్టి అంశాలను విస్తృతీకరించాలి కాని రాజ్యాంగ అంశాలను మార్చాల్సిన అవసరములేదని ఆయన అన్నారు.

పంచాయత్ రాజ్ సంస్థలు ప్రభుత్వము వలె అభివృద్ధి చెందాలో లేక కొంతవరకు రాజకీయాలతో కూడియుండి సర్వాధికారాలు గల స్థానిక ప్రజాస్వామ్య సంస్థలుగా అభివృద్ధి చెందాలో సమ్మేళనము తన అభిప్రాయాన్ని వ్యక్తము చేయాల్సియుందని కేంద్ర మంత్రి అన్నారు.

వచ్చే సంవత్సరము జూన్ వరకు యావద్భారతము గ్రామ, బ్లాకు, జిల్లా స్థాయిల్లో పంచాయత్ రాజ్‌ను కలిగియుంటుంది. ఈ విధానము యింతవరకే పరిమితమై యుండాలా? లేక రాష్ట్ర, కేంద్ర స్థాయిల్లో కూడ అమలు పరచాలా? అను అంశాన్ని పరిశీలించాల్సియుంది. జిల్లా స్థాయిలో నుండు ప్రభుత్వాధికార్ల యొక్కయు, పంచాయత్ రాజ్ సంస్థల యొక్కయు బాధ్యతలను మధ్య సంబంధాలను నిర్వచించుట కూడ అవసరమే. లేకున్న అభిప్రాయ భేదాలకవకాశము యుంటుంది.

సమాజాభివృద్ధి, పంచాయత్ రాజ్ ఒకదానితో నొకటి కలిసి పోవాలి. సమాజాభివృద్ధి కార్యక్రమాలు పంచాయత్ రాజ్ ద్వారా అమలుపరచవలసినవేనని శ్రీ డే అన్నారు.

వివిధ కార్యక్రమాలు సరిగా అమలు జరుగుతున్నదీ లేనిదీ పరిశీలించేందుకు రాష్ట్రస్థాయిలో, జాతీయ స్థాయిలో కొన్ని సంఘాలు ఉండాలనీ అవిప్రభుత్వ సంఘాలుగా కాక ప్రతినిధులసంఘాలుగా ఉండాలనీ శ్రీ డే సూచించారు.

పంచాయత్ రాజ్ ఉద్దేశసాధనకు కొన్ని అగ్నిపరీక్షల నెదుర్కొనాల్సియుందని, అట్టిపరీక్షలను ఎలా యెదుర్కొనాలో రాష్ట్రమంత్రులు సూచించాలని ఆయన చెప్పారు.

పంచాయత్ రాజ్ సమ్మేళనములో రాష్ట్రసమాజాభివృద్ధి మంత్రులే కాక కేంద్రమంత్రులు డా॥ బి. గోపాల్ రెడ్డి, డా॥ పంజాబ్ రావు దేశ్‌ముఖ్ మరియు ప్రణాళికా సంఘ సభ్యులు శ్రీ త్రివేది, శ్రీ బల్వంతరాయ్ మెహతా పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ప్రారంభోపన్యాసం

సమ్మేళనము నారంభిస్తూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య పంచాయత్ రాజ్ సంస్థను గూర్చి వివిధ అభిప్రాయాలు వెలిబుచ్చబడినవని అన్నారు. ఇంతకుముందున్న స్థానిక సంస్థలకన్నా యివి భిన్నమైనవిగా యున్నవని, కనుక వాటిని నిర్వచించాల్సిన అవసరముందని, ప్రస్తుతానికవి స్థానిక సంస్థల వలెనే పరిగణింపబడుచున్నవని, వీటికొక స్థాయి నికల్పించేందుకై రాజ్యాంగాన్నే సవరించాలని యెంత తొందరగా యీ సవరణ జరిగితే అంత మంచిదని చెప్పారు.

సమాజాభివృద్ధి కార్యక్రమములో వచ్చిన గొప్ప మార్పు పంచాయత్ రాజ్ అవతరణ. జాతీయ విధానాలనమలు పరచుటకు సహకార సంస్థల అభివృద్ధి చాలా ముఖ్యము. పంచాయత్ రాజ్ అవతరణ తర్వాత సహకార సంస్థలు కనీసము దానిస్థాయిలో నైనా అభివృద్ధి చెందాల్సియుండెను కాని 18 మాసాల క్రితము ప్రారంభమైన పంచాయత్ రాజ్ సహకార సంస్థలకన్న మిక్కిలి పురోగమించింది. దీనివల్ల ఆర్థిక మార్పుకన్నా రాజకీయ మార్పు చాలా సులభమని విదితమౌచున్నదని శ్రీ సంజీవయ్య చెప్పారు.

నూతన పంచాయత్ రాజ్ సంస్థలకు తగు ప్రాముఖ్యం నివ్వాలని ఇంతకు ముందున్న స్థానిక సంస్థలకు మల్లే వీటిని పడే పడే తనభ చేయుటతగదని భారతదేశంలో పంచాయత్ రాజ్ విజయంపైనే ప్రజాస్వామ్యమాధారపడి యుంటుందని పంచాయత్ రాజ్ విజయం అది గ్రామీణుల ఆర్థికస్థోమత నభివృద్ధి పరచుటపై ఆధారపడియుంటుందని శ్రీ సంజీవయ్య తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రణాళికా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి మాట్లాడుచూ పంచాయత్ రాజ్‌కు సంబంధించిన సమస్య లెన్నో వున్నాయన్నారు. పంచాయత్ రాజ్‌లో జిల్లా కలెక్టర్ పాత్ర, పార్లమెంటు మరియు శాసన సభస్థాయి జిల్లాపరిషత్తులు, పంచాయత్ సమితుల ఛీఫ్ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్లస్థాయి మరియు విధులు ప్రిసైడింగ్ ఆఫీసర్ల అధికారాలు విధులు అట్టి సమస్యల్లో కొన్ని అని శ్రీ రంగారెడ్డి తెలిపారు.

పంచాయత్ రాజ్ అవతరణానంతరం ఆంధ్రప్రదేశ్‌లో సమితులు పరిషత్తుల ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ ఉద్యోగులకు మధ్య సత్సంబంధాలున్నవని అనుభవరీత్యా తెలుసుకున్నామని ఆయన చెప్పారు.

పంచాయత్ రాజ్‌లో బాధ్యత వహించు వ్యక్తులకు అవసరమగు శిక్షణ మార్గదర్శకత్వం గ్రామస్థాయి నుండి లభింపజేసిన పంచాయత్ రాజ్ వుద్దేశమును సాధించుట సులభమౌతుందని శ్రీ రంగారెడ్డి అన్నారు.

ఆగస్టులో వెయ్యి మంది కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయం

వచ్చే నెల 2వ తేదీన కేంద్ర ఎన్నికల సంఘ సమావేశం

న్యూఢిల్లీ, జూలై 17

గత ఎన్నికల్లో కాంగ్రెసు ఓడిపోయినని యో జకవర్గాల నుండి యీసారి పోటీచేసే కాంగ్రెసు అభ్యర్థులను నిర్ణయించేందుకు కాంగ్రెసు కేంద్ర ఎన్నికలకమిటీ ఆగస్టుదిన సమావేశం కానున్నది.

ఒరిస్సా, కేరళ రాష్ట్రాల్లో మధ్యంతర ఎన్నికలు జరిగినవి కాబట్టి ఆ రెండు రాష్ట్రాల్లో యీసారి జనరల్ ఎన్నికలు ఉండవు. కాగా ఆ రెండు రాష్ట్రాల్ని మినహాయించుకొని లెక్కచేసుకొంటే దేశం మొత్తం మీద గత ఎన్నికల్లో మూడు వేల అసెంబ్లీ స్థానాల్లో 900 స్థానాలను, మరోవంద పార్లమెంటు స్థానాలను కాంగ్రెసు కోల్పోయి ఉంది.

గుజరాత్ కాంగ్రెసు వాదుల్లో పదేళ్ళ నిబంధనవల్ల ఏర్పడిన వివాదం కూడా కేంద్రఎన్నికల కమిటీ పరిశీలనకు రాగలదని తెలుస్తున్నది. కాశ్మీర్ మహాం నుండి తిరిగివచ్చిన విమ్మట ప్రధాని శ్రీ నెహ్రూతో యీ వివాదం గురించి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి చర్చలు జరుపుతారని కూడా తెలుస్తున్నది.

జైలుఅధికారుల పొరబాటును సరిదిద్దిన ఖైదీ

బొంబాయి, జులై 17

కేవలం ఖైళ్ళ నిర్వహణలో జరగిన పొరబాటు వల్ల యీ ఉదయము ఆర్థర్ రోడు జైలు నుండి హత్యానేరానికివిచారింపబడవలసిఉన్న ఒక ఖైదీ శ్రీ స్నేహ ప్రసాద్ రమేశ్ అనువాడు విడుదల చేయబడ్డాడు. ఆతనిని విడుదలచేసిన కొద్దిసేపట్లోనే పొరబాటు గ్రహించి పోలీసులుగాలించడం ప్రారంభించాడు. ఆఖైదీ యీసాయంత్రము ముజగాం మేజస్ట్రేటు కోర్టుకు వెళ్ళి స్వయముగా స్వాధీన మయ్యాడు అదే కోర్టులో ఆతడు మద్యనిషేధ నేరం క్రింద పది దినాల జైలు శిక్షకు గురయ్యాడు. ఆ పది దినాల అనంతరం హత్యానేరం విషయము మరిచిపోయి జైలు అధికారులాతనిని విడుదల చేశారు.

హైద్రాబాదు జిల్లాలో పాఠశాలలకు గ్రాంటులు

హైద్రాబాద్, జులై 17

హైద్రాబాదు జిల్లా పరిషత్తు అయిదవ స్థాయి సంఘం సమావేశం ఈమధ్య పరిషత్తు కార్యాలయంలో జిల్లా కలెక్టరు అధ్యక్షతన జరిగింది. చిన్నరకం నీటిపారుదల పథకం, స్థానికాభివృద్ధి పనులు, ఈ క్వలైజేషన్ ఫండుల క్రింద విడుదలచేసిన గ్రాంటులను ఈ సమావేశంలో వివిధ పంచాయతీ సమితులకు కేటాయించారు. పర్గి తాలూకాకు 12, రాజేంద్రనగర్ రెండవ దశబ్లాకుకు 6, మేడ్చల్ రెండవదశ బ్లాకుకు 9, వికారాబాదు రెండవదశ బ్లాకుకు 9 మంచినీటి బావులు మంజూరు చేయబడినాయి. వీటిఅంచనా వ్యయం రూ॥ 66, 800 ఈపనులు పూర్తిచేయడానికి ఇతోధికంగా మొత్తాలు కేటాయించడానికి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయబడినది. ఈ క్వలైజేషన్ పథకానికి చెందిన మొత్తాలు జిల్లాలోనివివిధ పంచాయతీ సమితులకు కేటాయించబడినాయి. పర్గి నాన్‌బ్లాక్ ప్రాంతంలో నాల్గవ పంతు వ్యయాన్ని ప్రజలు భరించేపద్ధతి మీద 2 పాఠశాలభవనాలు నిర్మించడానికి రు 19,000లమొత్తంమంజూరు చేయబడినవి.

సెకండరీ విద్యావిస్తరణకార్యక్రమం క్రింద అదనముగా తెరువబడిన ప్రతి తరగతి కొరకు, ఫర్నీచర్ మొదలైన వాటి నిమిత్తంరు1,000యిల చొప్పున యీ సంఘం మంజూరు చేసింది. బొలారంలోని జిల్లా పరిషత్తు బాలికల హయ్యర్ సెకండరీ పాఠశాల, మారేడ్‌పల్లిలోని జిల్లా పరిషత్తు హయ్యర్ సెకండరీ (సెయింట్ జాన్స్) పాఠశాలలకు అదనముగా గదులు మొదలైన వాటిని నిర్మించకోవడానికి పాఠశాలలకు అవసరమైన వస్తువులు సరఫరా చేయడానికి ఒక్కొక్క దానికి లక్ష రూపాయల చొప్పున మంజూరు చేయడానికికూడా యీ సంఘంవారు పరిషత్తు సర్వసభ్య సమావేశానికి సిఫార్సు చేశారు.

గ్వాలియర్ మహారాజామృతి

బొంబాయి, జులై 17

గ్వాలియర్ మహారాజా జివాజీరావు సింధియా గతరాత్రి ఇక్కడ చనిపోయారు. వీరి వయస్సు 45 సంవత్సరాలు.

పిల్లల గుండెజబ్బులు కనిపెట్టే కొత్తయంత్రం

షికాగో, జులై 17

పిల్లల గుండెజబ్బులను చాల కచ్చితంగా కనిపెట్టి రికార్డుచేసే హైఫైడిటీ యంత్రాన్ని ఒకషికాగో ఎలక్ట్రానిక్సునిపుణుడు నిర్మించాడు అమెరికన్ హార్టు అసోసియేషన్ వారు 80,000 మంది పాఠశాల విద్యార్థులను ఆయంత్రంతో పరిశీలించగా వారిలో 91 శాతంలో జబ్బులు ఖచ్చితంగా తెలిసినవి కీళ్లవాతంతో బాధపడే పిల్లలు, పుట్టుకతోనే గుండె జబ్బుగల పిల్లల గుండెల్లో ఉత్పత్తయ్యే మూలుగులు, అసాధారణ శబ్దాలను ఆయంత్రం తుణ్ణంగా కనిపెట్టగలదు. వయోజనుల గుండె జబ్బులను ఆయంత్రం అంతత్వరగా కనిపెట్టలేదు. ఆయంత్రం మూలముగా గుండె జబ్బులను ఖచ్చితంగా తెలుసు కోవటమే కాక అనేకమంది రోగులనుకొద్దిమంది డాక్టర్లు త్వరగా పరీక్షింపబలీవుతుంది.

హైద్రాబాదు గుమాస్తా సంఘం

హైద్రాబాదు, జులై 17

జులై 12 1961 రోజున రాత్రి 9 గంటలకు ఆర్యసమాజ మందిరము సుల్తాన్‌బజార్‌లో సంఘ అధ్యక్షులైన శ్రీ బి. మహేంద్రశాస్త్రిగారి అధ్యక్షతలో హైద్రాబాదు గుమాస్తా సంఘ అత్యవసర సమావేశము జరుపబడినది ఇందులో గుమాస్తా సంఘ నాయకులు శ్రీ కె కిశోర్‌దత్ శ్రీ దాస వెంకటేశం మరియు కె. రాంచందర్‌గారు ఉపన్యసించినారు. క్రింద వాగిసిన తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదించనైనది. అసెంబ్లీ శీతాకాలము సెషన్స్‌లో నయిన ఆంధ్ర తెలంగాణా లో వేరు వేరుగా కలపాస్ మరియు ఎస్టాబ్లిష్ మెంట్సు యాక్టుల విలీనీకరణ చేయుటకు బిల్లు ప్రవేశపెట్టవలసినదిగా ప్రభుత్వమును యీ సమావేశం కోరుతున్నది.

షాప్స్ ఇన్ స్పెక్టర్లు ముఖ్యముగా సుల్తాన్‌బజార్, అబిడ్‌షాప్, నాంపల్లి, జాంబాగ్, ఉస్మాన్‌గంజ్, సిద్ధిఅంబర్‌బజార్, పత్తర్‌గట్టి ప్రదేశములలో మరియు సికింద్రాబాదులో సరిగా పనిచేయుటలేదని ప్రభుత్వ దృష్టికి తెస్తూ మరోతీర్మానం చేయబడినది.

తాపల్వార్‌లో వ్యవసాయదారు హత్య

లంబాడాలు చేసిఉంటారని అనుమానం

జహీరాబాద్, జులై 17

జహీరాబాద్ తాలూకా తాపల్వార్ గ్రామంలో గత సోమవారం అబ్దుల్ కరీం అను నొక వ్యవసాయదారుడు హత్య చేయబడినాడు.

అబ్దుల్ కరీం, తన భార్యతో కూడి పొలానికి వెళ్ళాడట. సాయంత్రము భార్యను చీకటి పడకమునుపే యింటికి తోలిస్తూ తాను తర్వాత వస్తానని చెప్పాడట. కాని రాత్రి యెంత గడచినా కరీం యింటికి రానందున ఆమె భర్తకై బయలుదేరిందట. త్రోవలో కొందరు ఆమెకెదురుపడి ఎవరో ఆమె భర్తను హత్యచేసి ఒక చెట్టుక్రింద పడవేశారని చెప్పారట. ఆచోటికి కామె ఆతురతతో పరుగెత్తి వెళ్ళి చూడగా రక్తంలో మునిగిన భర్తశవం కనిపించిందట

సమాచారమందిన వెంటనే పోలీస్ అచటికి వెళ్ళి పంచనామా చేసి శవాన్ని పరీక్షకై అంపింది.

అబ్దుల్ కరీం తనతో కలిసి సేద్యం చేయుచున్న లంబాడాలమ కలియుటకు వెళ్ళినట్లు ఆయన భార్య పోలీస్‌కు తెలిపింది. పోలీస్ కొందరు లంబాడాలను అరెస్టు చేసింది. పరిశోధనలింకా కొనసాగుచున్నవి

వరంగల్ జిల్లాకు గోదావరి వరదల తాకిడి

లేదని జిల్లా కలెక్టర్ ప్రకటన

(స్వకీయ విలేఖరి)

వరంగల్, జూలై 17

ఈ వర్షాకాలంలో వరంగల్లు జిల్లాలో ఇంతవరకు ఏడు అంగుళాల వర్షపాతం రికార్డు చేయబడిందని ఇది గత సంవత్సరంకంటే మెరుగని కూడా తెల్పినారు.

వరంగల్లు జిల్లాలో నుండిగోదావరి ప్రవహించుచున్నదికదా! దాని నీటిమట్టం ఉద్ధృతంవలన ఏటూరి నాగారంవద్దగల గ్రామాలకు ఏమైనా నష్టం కలుగగలప్రమాదం గురించిప్రస్తావించి జిల్లా కలెక్టర్ ఇలా అన్నారు. "గోదావరి నీటిమట్టం రోజు రోజు పెరుగుతున్నా ఈ జిల్లాలోని గ్రామాలకు ఏ మాత్రం ప్రమాదం వాటిల్లే సూచన లేమీ లేవు. ఎందువల్లనంటే ప్రమాదం సూచించే గుర్తువరకు వరద ఉద్ధృతం రాలేదు ఐనా ఆ ప్రాంతంలో ఉండే అధికారులకుఎప్పటికప్పుడు వరదలను కనిపెట్టి తగు చర్యలు తీసుకొనవలసిందిగా తాకీదు లివ్వబడినవి."

వరంగల్లు జిల్లాలో గండ్లుపడిన జలాధారాల మరమ్మతుకుగాను రు.3 లక్షలు గత సంవత్సరం అనగా 1960-61 లో ఖర్చు చేయబడినవని కలెక్టర్ గారు తెలియ జేశారు. ఈ సంవత్సరం ఈ పనిని జిల్లా పరిషత్తుకు అప్పగించబడినదనికూడా తెల్పినారు.

వర్షాలు వర్షాకాలందాటఖ్యతఇంత వరకు సరిగా కురియనందువలన జిల్లాలోని వ్యవసాయ దారులు చాలా ఆందోళన పెడుతున్నారు. ప్రతిరోజు మబ్బులవంక ఆకాశం వంక రైతులు మోరలెత్తి చూడటం జరుగుతూంది. కాని వానకురియటం లేదు. ఒక వారం రోజులలో వానకురియక పోతే అభికాష్టుకు అవకాశంలేదనీ రైతులు అభిప్రాయ పడుతున్నారు.

వరంగల్ జిల్లాలో ఈ సంవత్సరం పునాస పంటలు చాలా బాగాయున్నవని ఈరోజు మా విలేఖరితో జరిపిన గోష్ఠిలో జిల్లా కలెక్టర్ శ్రీ మోహనిన్ బిన్ షమీరు తెలియ జేశారు. ఆబీపంటకు సంబంధించినంతవరకు ఈ సంవత్సరం నాటువేయటానికి సరిపోయే నీరు చెర్వులలో లేదు. దాని వలన జిల్లాలో వరినాటు వెనుకబడే సూచనలున్నవని అన్నారాయన. సరిపోయే నీరు చెర్వులకు రావటానికి పెద్దవర్షం కావాలనికూడా చెప్పారు.

ఆహార పరిస్థితి గురించి మాట్లాడుతూ కలెక్టర్ షమీరు ఇలా అన్నారు వరంగల్లులో "పదిహేడు కౌకదుకాణాలు పనిచేయుచున్నవి. ఇంకా కొన్నింటిని తెరచుటకు (అవసరమైనచో) ప్రతిపాదనలుప్రభుత్వానికి పంపబడినవి వరంగల్లు గోదాము నుండి 330 టన్నుల బియ్యం మహబూబు అబాద్‌గోదాము నుండి 70 టన్నుల బియ్యంను ప్రతి నెల ప్రజలకు దుకాణాల ద్వారా పంచపడుతున్నవి"

గుంటెవాడ ఆనకట్ట నిర్మాణం సమస్య

నేడుకూడాఆంధ్రప్రదేశ్-ఒరిస్సా ముఖ్యమంత్రుల చర్చలు

హైద్రాబాద్, జులై 16

నీలేరునదిపై గుంటెవాడవద్ద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము 1820 అడుగుల ఎత్తున ఆనకట్ట కట్టేవిషయమై ఒరిస్సా ప్రభుత్వం తెలుపుతున్న అక్షేపణలను గురించి పరిష్కారం సాధించేందుకు నేడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ విజయానంద్ పట్నాయక్‌లు చర్చలు జరిపారు.

నేడు 2 గంటలపాటు జరిగిన చర్చలు తిరిగి రేపు కొనసాగుతాయి.

గుంటెవాడవద్దకట్టే ఆనకట్ట 1806 అడుగుల ఎత్తువరకే ఉండాలని లేకపోతే బలిమెల ప్రాజెక్టుకు దెబ్బతగ్గుతుందనీ ఒరిస్సా ప్రభుత్వం అక్షేపణ. ఈ అక్షేపణనే ఆమోదిస్తే గుంటెవాడ ఆనకట్ట దాదాపు నది మట్టంవరకే ఉండడము సంభవిస్తుంది. అంటే అన కట్ట కట్టికూడా ప్రయోజనం ఉండదన్నమాట.

నేటి చర్చల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తరపున పాల్గొన్నవారు, ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, పి. డబ్ల్యు.డి. మంత్రి అల్లూరి సత్యనారాయణరాజు, ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి, ఇరిగేషన్ ఛీఫ్ సలహాదారు శ్రీ ఎల్. వెంకటకృష్ణయ్యర్, ఛీఫ్ ఇంజనీర్ శ్రీ కె. ఆర్. వెంకట రామన్, కెనాల్స్ ఛీఫ్ ఇంజనీర్ శ్రీ జి. ఏ నరసింహారావు, ఇరిగేషన్ ఛీఫ్ ఇంజనీర్ శ్రీ కె. సింహాద్రీశర్, ఎలక్ట్రిసిటీబోర్డు ఛీఫ్ ఇంజనీర్ శ్రీ వి. పద్మ, సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ రామబ్రహ్మం, పబ్లిక్ వర్క్స్ కార్యదర్శి ఎస్. ఏ. భాకర్. ఒరిస్సా ప్రభుత్వం తరపున వారు: ముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్, మాజీ పి డబ్ల్యు. డి. మంత్రి శ్రీ భంజ్‌దేవ్, ఛీఫ్ ఇంజనీర్ శ్రీ పలిశ్, అడిషనల్ ఛీఫ్ ఇంజనీర్ శ్రీ ఫణి.

లీగ్‌తో మున్సిపల్ ఎన్నికల ఒడంబడిక

శ్రీ సి. అచ్యుత మీనన్ విమర్శ

త్రిచూర్, జులై 17

రానున్న కేరళ మున్సిపల్ ఎన్నికల్లో పాల్గొనుటకు కాంగ్రెసు, పి. ఎస్. పి. ముస్లింలీగ్‌లు కుదుర్చుకున్న ఒడంబడిన మతపాతిపత్యాన్ని నిర్మూలించుటకు దుర్గాపూర్ లో కాంగ్రెస్ చేసిన తీర్మానానికి పూర్తిగా వ్యతిరేకమైనదని కేరళ శాసనసభా కమ్యూనిస్టు పక్ష ఉపనాయకుడు శ్రీ సి. అచ్యుతమీనన్ అన్నారు.

పై మూడు పార్టీలు మొన్న ఎన్నికలలో కుదుర్చుకున్న ఒడంబడిక రాష్ట్రంలోగాని, దేశంలోగాని లీగ్ బలాన్ని తగ్గించదని, దీనివల్ల లీగ్ యితర రాష్ట్రాల్లో కూడ కాంగ్రెసుతో బేరాలాడుటకు అవకాశమేర్పడిందని ఆయన అన్నాడు.

శ్రీ మీనన్ త్రిచూర్ జిల్లా కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యమున ఏర్పాటైన బహిరంగసభలో మాట్లాడుచు పై విధంగా విమర్శించారు.

వరదరాష్ట్రాలకు బేగంపేట వైమానిక కేంద్రం నుండి డకోటాలు

హైద్రాబాదు, జులై 17

ఈ మధ్య కేరళ, మద్రాస్ రాష్ట్రాల్లో సంభవించిన వరదల సందర్భంగా సివిల్ అధికారులకు సహాయపడేందుకై బేగంపేట విమానదళ కేంద్రం మూడుడకోటాలను అంపింది. ఈ విమానాలు సివిల్ అధికారులు వరదలవల్ల కలిగిన నష్టాన్ని అంచనా చేయుటకు మిక్కిలి సహాయపడినవి.

వరద బాధితులకు ఇ. ఎం ఇ. కేంద్ర సిబ్బందిచే 1200 విరాళం

వరద బాధితుల సహాయార్థం సికింద్రాబాదు ఇ. ఎం. ఇ. కేంద్రాధికారులు, తదితర సిబ్బంది రు. 200 వరద బాధితుల సహాయనిధి క్రింద విరాళమిచ్చారు. ఈ మొత్తము నుండి అస్సాం, మహారాష్ట్ర, కేరళ, మైసూర్, మద్రాసు, ఒరిస్సా రాష్ట్రాల ముఖ్యమంత్రుల పేర రెండేసివందల చెక్కులు అంపబడుచున్నవి.

ఈనెల 23నహామర్షెల్డ్ ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, జులై 17

ఐక్యరాజ్యసమితి ఉన్నత కార్యదర్శి దాగ్ హామర్షెల్డు యీనెల 23న ఢిల్లీ వస్తున్నాడు. ఆయన ఢిల్లీలో 3 దినాలుండి ప్రధాని నెహ్రూతోను, భారత ప్రభుత్వంతోను వివిధ ప్రపంచ సమస్యలను గురించి మంతనాలు సలుపుతాడు.

కోటి కాంతి సంవత్సరాల దూరంలోఉన్న తేజోరాశి ఛాయాచిత్రం!
సింఫెరోపాల్, జూలై 17
క్రిమియా లోని నాచ్నీ దగ్గర ఏర్పాటుచేయబడిన యూరపు అంతట్లోకి పెద్దదైన దర్పణ దూర దర్శిని సహాయంతో మనకు కోటి కాంతి సంవత్సరాల దూరంలోఉన్న ఒక తేజోరాశి ఛాయా చిత్రం తీయబడింది.
ఈ ఛాయా చిత్రం తీయబడటంతో సోవియట్ ఖగోళ విజ్ఞానశాస్త్రజ్ఞులకు మెదురవుతున్న అనేక సమస్యలు పరిష్కారం కాగలవని ధ్రువపడుతున్నది.

"అమెరికాలోవిద్యార్థి సమ్మెలే ఉండవు"

తమదేశంలో విద్యార్థి యూనియన్ల పద్ధతిపై అమెరికన్ విద్యార్థిజట్టు వివరణ

(మా.వి.) నికింద్రాబాద్, జులై 17

"అమెరికాలో విద్యార్థుల సమ్మెలంటూ అసలు జరుగవు. విద్యార్థి యూనియన్లు విద్యాలయాధికారులతో సంప్రదింపుల ద్వారానే ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతే పరిష్కరించుకుంటాయి. విద్యార్థి యూనియన్లలో రాజకీయ పార్టీలవారి ప్రవేశంగాని రాజకీయ ప్రముఖుల నేపథ్య నాయకత్వంక్రింద విద్యార్థి యూనియన్లు నడవడంగాని అమెరికాలో లేదు"అని "ప్రాజెక్టు ఇండియా" పథకం క్రింద భారతదేశ పర్యటనకు వచ్చిన అమెరికన్ అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల జట్టు (కాలిఫోర్నియాయూనివర్సిటీ) సభ్యులు యీ ఉదయం విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారు

అయితే అమెరికాలో విద్యార్థులకు రాజకీయాభిప్రాయాభినివేశం ఉండదా అన్న ప్రశ్నకు ఒక అమెరికన్ విద్యార్థిని జవాబిస్తూ వ్యక్తిగతంగా రాజకీయాభిప్రాయాలు ఉన్నప్పటికీ వారు వేర్వేరు రాజకీయ పక్షాలలోచేరి పని చేసినప్పటికీ విద్యార్థి యూనియన్లు అయా రాజకీయపక్షాల అనుబంధ సంస్థలుగా చీలిపోవడం ఉండదనీ విద్యావిషయకసమస్యలు ఏవైనా ఉంటే విద్యార్థి యూనియన్ స్థాయిలోనే అవి సంప్రదింపుల ద్వారా పరిష్కారం చేసుకోబడుతాయనీ వివరించింది. మరో విద్యార్థిని భారత దేశములో స్వాతంత్రోద్యమ సాఫల్యానికి విద్యార్థులు తోడ్పడినట్లు అమెరికాలో ఏ ఉద్యమానికీ విద్యార్థుల ప్రత్యేక కృషి అంటూ జరుగలేదని ప్రస్తావించింది,

రాజకీయ ప్రమేయంలేని విద్యావకాశాలు అమెరికాలో ఉన్నట్లు చెబుతూ ఒక విద్యార్థి ప్రతినిధి సంస్కృత భాషవలెనే మైనాభాషను నేర్చుకొనే అమెరికన్ విద్యార్థులున్నారన్నారు.

"ప్రాజెక్టు ఇండియా" పథకంక్రింద యీసారి భారత దేశాన్ని పర్యటించడానికి 14 గురు అమెరికన్ విద్యార్థుల రెండో జట్టు గత వారం బొంబాయి చేరింది. ఆజట్టు రెండు గాంధీ 7 గురు విద్యార్థులుగల జట్టు 15 తేదీన హైద్రాబాద్‌కు వచ్చింది. వీరు సాలార్‌జంగ్ మ్యూజియాన్ని కూడా సందర్శించారు.

స్థానిక కళాశాలల్లో విద్యార్థులను కలిసి పరస్పరం మాట్లాడుకోవాలన్న అభిప్రాయంతో యీ జట్టు నగరంలో వారము రోజులుంటున్నది. అమెరికాలో విద్యార్థుల మధ్య పోటీలు పెట్టి అందులో నెగ్గిన విద్యార్థులకు భారత చరిత్ర, ఆచార వ్యవహారాలు తెలియజేసి ప్రాజెక్టు ఇండియా పథకం క్రింద భారత పర్యటనకు పంపిస్తారు.

అమెరికాలో విద్యార్థులు బాల నేరస్థులుగా ఉంటారన్న అభిప్రాయం భారతీయ విద్యార్థుల తమతో కొన్ని చోట్ల వెల్లడించినట్లు జట్టు ప్రతినిధి ఒకరు పేర్కొని ఆ అభిప్రాయం సరికాదనీ అమెరికాలో ప్రతి విద్యార్థీ ఏదో ఒక ప్రత్యేకసబ్జక్టులో ప్రావీణ్యం గడించడానికి కృషి చేస్తాడనీ పేర్కొన్నారు. అమెరికన్ విద్యార్థుల్ని గురించిన దురభిప్రాయానికి హాలీవుడ్ చిత్రాలు ఆధారంకావచ్చునని కూడా యీ గోష్ఠిలో ప్రస్తావించబడింది.

ఈ అమెరికన్ విద్యార్థుల జట్టులో 18-21 మధ్య వయస్సు విద్యార్థినీ విద్యార్థులే ఉన్నారు. వీరు స్థానిక కళాశాలల్లోని భారతీయ విద్యార్థుల్ని కలిసి తుదకు శనివారం నాడు

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ సభ్యత్వం

అర్హతను కోరే అభ్యర్థులకై తిర్మల్‌గిరిలో శిక్షణా కేంద్రం

హైదరాబాదు, జులై 17

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్, ఇండియా సభ్యత్వార్హతను పొందే వారి నిమిత్తము యిచటికి సమీప మందలి తిర్మల్‌గిరి డిఫెన్స్ ఎస్టాబ్లిష్‌మెంటు దగ్గర ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీర్స్ పాఠశాలలో ఒక శిక్షణ కోర్సునకు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఆంధ్రప్రదేశ్ కేంద్రాధ్యక్షులు శ్రీ ఎ. ఆర్. వెంకటరామన్ ప్రారంభోత్సవం జరిపారు. దేశంలో ఇంజనీర్ల యొక్కయు, సాంకేతిక నిపుణుల యొక్కయు కొరతను తీర్చేందుకై తలపెట్టబడిన పథకంలో నిన్న 62 మందితో ప్రారంభింపబడిన యీ శిక్షణా పథకము ఒక విభాగము మాత్రమే. డిఫెన్స్ ఎస్టాబ్లిష్‌మెంట్లలోను, యితరత్రా వుద్యోగాలలో నున్న ఇంజనీర్లకు, డిప్లొమా హోల్డర్లకు చదువు చేయిమందికి శిక్షణ గరపేందుకై మరో 11 కేంద్రాలలో యిట్టి శిక్షణ యేర్పాటు చేయబడుచున్నదట. ఈ పథకాన్నంతా ఒక ఉన్నతాధికార సంఘం పర్యవేక్షిస్తుంది. ఈసంఘాన్ని రక్షణ మంత్రిత్వము మేజర్ జనరల్ బి.డి. జఫూర్ అధ్యక్షతన యేర్పాటు చేసింది. స్థానికముగా యేర్పాటు చేయబడిన సలహా సంఘంలో బ్రిగేడియర్ ఎన్. సేన్‌గుప్త అధ్యక్షులుగాను, బ్రిగేడియర్ ఎం. కె. రావు, కర్నల్ ఎస్. ఎస్. దత్తా, వింగ్ కమాండర్ దాస్ కపూర్ సభ్యులుగాను యున్నారు.

రక్షణ మంత్రిత్వముచే తయారు చేయబడిన యీ పథకాన్ని భారత దేశ సాంకేతిక విద్యా సంఘం అంగీకరించిందని, ఆంధ్రప్రదేశ్‌లో పేరు మోసిన ఇంజనీర్లు దీనికి మద్దతునిస్తున్నారని, అతిథులకు, శిక్షణ పొందనున్న వారికి స్వాగతము చెబుతూ బ్రిగేడియర్ సేన్‌గుప్త అన్నారు.

పాఠశాలలో చేరిన 62 గురు అవకాశాలను సద్వినియోగం చేసుకొని లాభం పొందాలని శ్రీ వెంకటరామన్ ప్రారంభోపన్యాసములో కోరారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ మాజీ అధ్యక్షులు శ్రీ దిల్దార్ హుసేన్ కూడ యీ సందర్భమున ఉపన్యసించారు.

రాష్ట్ర ముస్లిం వక్ఫ్ బోర్డు వ్యవహారాలపై ప్రచారం

అర్థంలేనిదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రిణి ప్రకటన

హైదరాబాదు, జులై 17

రాష్ట్ర ముస్లిం వక్ఫ్ బోర్డుకు సభ్యులను నియమించటంలో తెగల వివక్షత చూపబడిందన్న దాని నాధారము చేసుకొని స్వార్థపరులైన కొందరు ముస్లిములు వివాద పూరితమైన షియా-సున్నీ సమస్యను ప్రేరేపిస్తూ యీ సందర్భంలో ప్రచారానికి దిగటం మిక్కిలి విచారకరమని పేర్కొంటూ దీనివల్ల యే విధమైన ప్రయోజన ముండబోదని ముస్లిములంతా ఐక్యతను సాటించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమం, వక్ఫ్ సంస్థల శాఖలమంత్రిణి శ్రీమతి మాసూమా బేగం సలహా యిచ్చారు. నిర్మాణాత్మకమైన విమర్శలు, సూచనలు చేయాలన్న అభిప్రాయాన్ని ఆమె వ్యక్తం చేశారు. కొత్తగా పునర్నిర్మించబడ్డ వక్ఫ్ బోర్డు రాష్ట్రమంతటికి ప్రాతినిధ్యం వహిస్తుందని లోగడ వున్న బోర్డు తెలంగాణా ప్రాంతానికే పరిమితమై వుండేదని ఆమె అన్నారు. ఇప్పటి దానిలో షియా సున్నీ తెగలకు సమాన ప్రాతినిధ్యం కల్పించబడినదని, ఈ బోర్డులో నియమితులైన సభ్యులు వివిధ రంగాలకు చెందివున్నారని రాష్ట్రమంత్రిణి శ్రీమతి మాసూమా ఎస్.ఎస్. విలేఖరికి వివరించారు. రాష్ట్రంలోని వక్ఫ్ సంస్థల వివరాలను సేకరించుటకై ఒక ప్రత్యేకోద్యోగిని నియమించటం జరిగిందని ఆయన త్వరలో వీటి వ్యవహారాలను గురించి ఒక నివేదికను ప్రభుత్వానికి అందచేస్తారని ఆమె వెల్లడించారు.

బొక్కలగూడలో గాయాలతో యువకుని మృతి

ఇద్దరి అరెస్టు

హైదరాబాదు, జులై 17

నడిపి ఆశన్న అనే 30 యేండ్ల యువకుడు బొక్కలగూడ ప్రాంతానికి చెందిన సేంధీ అవరణ దాపున గాయాలవల్ల మృతిచెందినట్లు మొన్న రాత్రి అతని కళేబరమున్న స్థితిబట్టి వెల్లడైనది ఈ సమాచారం పోలీసులకు అందగానే ఆ ప్రదేశానికి వెళ్ళి పంచాయతీ జరిపి శవాన్ని పరీక్ష నిమిత్తం ఆస్పత్రికి పంపారట. ఆశన్న మృతిసందర్భంలో యిద్దరిని పోలీసులు అరెస్టు చేశారు.

ప్లవ సం॥ ఆషాఢ శు॥ పంచమి
వ. 12-59 ఉప తె 4-45
ఉ. వ. 10-2 మొ: 11-49 వరకు
(శాలివాహన శకము: 27-4-1883)
18-7-1961 మంగళవారము

"ఇను నడుమ వెలుం
గుచు సోముని మధ్య
మునం జలత్వముం
బొందని నిల్పున వెల
యు దీప్తియగు వాని
నిరంజనునంతరాత్మునిం
బాటింతున్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

18 జులై 1961
మంగళ వారము

మాస్టర్ తారాసింగ్ నిరశన దీక్ష

అకాలీదళ నాయకుడైన మాస్టర్ తారాసింగ్ గావించిన ఒక ప్రకటనలో ఆగస్టు 15 వ తేదీనుండి తాను పంజాబీ రాష్ట్రము కొరకు నిరశన దీక్షను ప్రారంభించగలనని తెలిపినారు. ఈ నిర్ణయము మిక్కిలి శోచనీయమైనది; ఇందులో యెంతమాత్రము వివేకము కనుపించుట లేదు. ఉద్రేకముతో తొందరపాటుతో గావించిన యీనిర్ణయమునుమార్చుకొనుట బుద్ధిమంతుల లక్షణము కాగలదు. రాజకీయ ప్రయోజనాల సాధన కొరకు నిరశన దీక్షలను పూనుట యెంతమాత్రముసమర్థనీయము కాజాలదు. ఇటువంటి నిరశన దీక్షలలో సత్యముగాని, అహింసగాని ఆవంతయును లేదని చెప్పవచ్చును. ఇతరులమీద ఒత్తిడి దీసికొనివచ్చి, వారిని లొంగదీయుటకు ఉద్దేశించిన నిరశన వ్రతాలు యెంతమాత్రమును అహింసాత్మకము కాజాలవు. మాస్టర్ తారాసింగ్ ప్రారంభించదలచిన నిరశనదీక్ష కూడ అహింసాత్మకము కాజాలదు. ఈనిరశన దీక్ష ఫలితముగా దౌర్జన్యశక్తులు విజృంభించు ప్రమాదము గోచరించు చున్నది. దౌర్జన్యశక్తుల విజృంభణ వలన అవాంఛనీయ పరిణామాలు ఉత్పన్నము కాగలవు. వీనికంతటికిని మాస్టర్ తారాసింగ్ బాధ్యత వహించవలసి యుండును.

అమృత్‌సర్‌లోని ఒక సమావేశమునందు ప్రసంగించుచు, సిక్కురాష్ట్ర సాధన తన ఆశయమని మాస్టర్ తారాసింగ్ ఉద్ఘాటించినారు. ఈ ఉద్ఘాటనలో మాస్టర్ తారాసింగ్ మనస్తత్వము చక్కగా గోచరించుచున్నది. పైకి పంజాబీసూబా యని యెన్నిమాటలు చెప్పినప్పటికిని అకాలీదళ నాయకులు కోరుచున్నది నిజముగా సిక్కురాష్ట్రమనియే ఋజువగుచున్నది. సిక్కురాష్ట్రము భాషా ప్రయుక్తరాష్ట్రము కాజాలదు. అందుచేత యితర భాషారాష్ట్రాలతో దీనిని పోల్చుట యెంతమాత్రము సమంజసము కాజాలదు. సిక్కురాష్ట్రము మత ప్రాతిపదిక కలిగిన రాష్ట్రము. అందుచేత మత ప్రాతిపదిక కలిగిన రాష్ట్రాల యేర్పాటును భారత ప్రభుత్వము సమ్మతింపజాలదు. ఇటువంటి రాష్ట్రాలు భారత జాతీయతకు హానికరములుగా పరిణమించగల ప్రమాదము గలదు. కావున యీ విషయమై జాగ్రత్తగా నుండవలసి యుండుము.

మాస్టర్ తారాసింగ్ గావించిన ప్రకటనలలో పరస్పర విరుద్ధములైన సంగతులు కొన్ని కనుపించు చున్నవి. పంజాబీ సూబాను గూర్చి ప్రజాభిప్రాయము తీసికొనినచో అత్యధిక సంఖ్యాకులు యిందుకు అనుకూలముగానుండగలరనిమాస్టర్ తారాసింగ్ ఉద్ఘాటించినారు. అటువంటి పరిస్థితులలో నిరశన వ్రతము పూనవలసిన అవసరము యెందుకు కలిగినదో తెలియదు. త్వరలోనే సాధారణ యెన్నికలు జరుగనున్నవి. ఆ యెన్నికలలో పంజాబీసూబాను అధిక సంఖ్యాకులు బలపరచుచున్నట్లు ఋజువు చేయగల అవకాశము ఉన్నది. ఈ అవకాశమును వినియోగించుకొనక, నిరశనవ్రతపు బెదరింపులను గావించుట మిక్కిలి విచారకరము; అత్యంత శోచనీయము.

మాస్టర్ తారాసింగ్ కోరుచున్న పంజాబీ సూబాను లేక సిక్కురాష్ట్రమును అధికసంఖ్యాకులు ఆమోదించు చున్నారని చెప్పుటకు వీలులేదు. ఎందుకనగా సిక్కులలో అకాలీదళ సభ్యులు తప్ప యితరులు పంజాబీ సూబా ఉద్యమానికి వ్యతిరేకులై యున్నారు. పంజాబులోనూటికి నలుబదియైదుమంది హిందువులు నివసించు చున్నారు. వీరందరును పంజాబీసూబాకు, సిక్కు రాష్ట్రానికి వ్యతిరేకులై యున్నారు. ఇందువలన అకాలీదళ నాయకుల కోరికకు అధిక సంఖ్యాకుల ఆమోదములేదని వెల్లడియగుచున్నది. ఈవిధముగా అకాలీదళ నాయకుల కోరిక భారత జాతీయతకు, దేశ సమైక్యతకు భంగకరమై యున్నది. మాస్టర్ తారాసింగ్ మొట్టమొదలుపంజాబులో నివసించుచున్న హిందువుల యొక్కయు, అకాలీదళ సభ్యులు కాని సిక్కుల యొక్కయు ఆమోదమును పొందవలసి యుండును. ఇట్లుచేయక, తన బలహీనతను దాచుకొనుటకై నిరశన వ్రతమును అవలంబింపదలచుటమిక్కిలి అనర్థదాయకము. మాస్టర్ తారాసింగ్ తన నిర్ణయమును గూర్చి పునరాలోచన గావించి, నిరశనవ్రతమును ఉపసంహరించుకొనుట సమంజసమటగా నుండగలదు.

మిర్యాలగూడెం గీత పారిశ్రామికులు

సహకారసంఘ స్థాపనకు కృషి

హైదరాబాదు, జులై 17

మిర్యాలగూడలో గీత పారిశ్రామిక సహకార సంఘమును స్థాపించుటకై శ్రీ బంటు గురువయ్య కన్వీనర్ గీత పారిశ్రామిక సహకార సంఘముగారు ఆంధ్రప్రదేశ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్యగార్లకు మరియు ఆబ్కారి మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గార్లకు ఒక జ్ఞాపక పత్రమును సమర్పించుచూ మిర్యాలగూడలో ఉండు మున్నూరు మంది గీత పారిశ్రామిక కార్మికులకు సరియగు వేతనములు దొరుకుటకై మరియు ఆబ్కారి గుత్తెదార్ల ప్రతిదిన దౌర్జన్యముల నుండి విముక్తి నొందుటకై ఈ సంవత్సరమే ప్రభుత్వము వారు గీత పారిశ్రామిక సహకార సంఘ స్థాపనకై అనుమతి ఇచ్చి గీత పారిశ్రామికుల ఆర్థిక పరిస్థితిని బాగుపరుచవలయునని కోరినారు. నల్లగొండజిల్లాలో అనేక మంది ముదిరాజులు గీతపారిశ్రామిక వృత్తిపై ఆధారపడియున్నారనియు, ఇతర ఏ వృత్తులు లేక, భూములు లేక గీత కార్మికులు అష్టకష్టములపాలగుచున్నారనియు, వీరిని ఈ కష్టములనుండి రక్షించుటకై మిర్యాలగూడలో గీత పారిశ్రామిక సహకార సంఘము అత్యవసరమని ప్రభుత్వ అనుమతిని కోరినారు.

తెలంగాణా విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు

హైదరాబాద్, జులై 17

తెలంగాణా ప్రాంతంలోని విద్యాసంస్థలలో చదివే విద్యార్థులు 1961-62 సంవత్సరానికి దిగువ స్కాలర్ షిప్‌ల మంజూరుకు దరఖాస్తులు పెట్టుకో వచ్చు. స్కాలర్ షిప్‌ల పొడిగింపు కోసం, కొత్త స్కాలర్ షిప్‌లకోసం దరఖాస్తులు నిర్ణీతఫారాలలో విద్యార్థులు వదువుతున్న విద్యాసంస్థల ద్వారా మంజూరుచేసే అధికారులకు పంపాలి. దరఖాస్తులు అందజేయటానికి ఆఖరు తేదీ 1961 ఆగస్టు 15.

దిగువ పేర్కొన్న స్కాలర్ షిప్‌లను వాటికెదురుగా ఉదహరించిన అధికారులు మంజూరు చేస్తారు.

1. ఎ. హైద్రాబాదు, సికిందరాబాదు జంటనగరాలు, హైదరాబాదు జిల్లా విద్యాశాఖ డైరెక్టరు, ప్రత్యేక రాయితీ స్కాలర్ షిప్ సంఘము యీయనకు తోడ్పడుతుంది.

బి పైన (ఎ)లో పేర్కొన్నది మినహా తెలంగాణా జిల్లాలన్నీ జిల్లా విద్యాశాఖాధికారి, ఈయనకు జిల్లా రాయితీ స్కాలర్ షిప్ సంఘము తోడ్పడుతుంది.

2. ఉద్యోగంచేస్తూ చనిపోయిన ప్రభుత్వోద్యోగుల పిల్లలకు, స్కాలర్ షిప్‌లు 1 వ తరగతినుంచి విద్యపూర్తి అయ్యేంతవరకు కొత్తవాటికి, పొడిగింపులకు ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ డైరెక్టర్, హైద్రాబాదు.

3. ఇతర స్కాలర్ షిప్‌లు, యుద్ధ స్కాలర్ షిప్‌లు, ముర్షీద్‌జాదా స్కాలర్ షిప్‌లు, పొడిగింపులకు మాత్రమే ప్రభుత్వ అమోదముతో విద్యాశాఖ డైరెక్టర్.

దరఖాస్తు ఫారాలు హైదరాబాదు ఛావెల్ రోడ్‌లో స్టాన్లీ బాలికల ఉన్నత పాఠశాల కెదురుగావున్న విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయం నుంచి కొనుక్కోవచ్చు.

1 నుంచి 8 తరగతులలో చదువుతున్న విద్యార్థులకు రాయితీస్కాలర్ షిప్ కొత్తగా దొరుకదు. ఈతరగతులు చదివే విద్యార్థులకు 1959-60 కు పూర్వం ఆటువంటి స్కాలర్ షిప్‌లు మంజూరు చేసినట్లయితే, ప్రాథమిక లేదా మాధ్యమిక పాఠశాల దశవరకు విద్య పూర్తిచేసేందుకు ఆ స్కాలర్ షిప్‌లను పొడిగించేవిషయం పరిశీలించబడుతుంది. 1959-60 కు ముందు 1 నుంచి 5 తరగతులలో ఎప్పుడైన రాయితీ స్కాలర్ షిప్‌లు మంజూరు చేసినా 6 వ. తరగతిలో వారికి వాటిని పొడిగించటం జరుగదు.

ఏతరగతిలోనైనా మొదటిసారిగ తప్పిన విద్యార్థికి మామూలుగా మంజూరుచేసే మొత్తములో 3/4 వంతు తరువాత చదువు కొనసాగించడానికి స్కాలర్ షిప్ పొడిగించబడుతుంది. అనారోగ్యం కారణాలమీద తప్పిన విద్యార్థులకు పూర్తి మొత్తం మంజూరు చేస్తారు. ఐతే విద్యా సంస్థ అధిపతి స్కాలర్ షిప్ పొడిగింపునకు సిఫార్సు చేసిన పక్షంలోనే దొరుకుతుంది.

కొత్తస్కాలర్ షిప్‌లు: పైనపేర్కొన్నట్లు 1 నుంచి 8 తరగతుల విద్యార్థులకు కొత్తగా రాయితీస్కాలర్ షిప్‌లు ఉండవు సెకండరీ పాఠశాలలో 9 అంతకు పై తరగతులలోను, కళాశాలల్లోనూ, సాంకేతిక విద్యాసంస్థల్లోనూ చదివేవారికి యీస్కాలర్ షిప్‌లు కొత్తగా కూడా లభిస్తాయి. 8 వ తరగతిలో రాయితీ స్కాలర్ షిప్ పొంది, 9 వ తరగతిలో చేరిన అభ్యర్థి దరఖాస్తు పొడిగింపుకోసంగా కుండా కొత్తగా పెట్టుకున్నట్టుగానే పరిగణించ బడుతుంది.

ఉద్యోగంచేస్తూ చనిపోయినప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు స్కాలర్ షిప్‌ల పొడిగింపుకోసం మరల దరఖాస్తులు పంపవలసిన అవసరంలేదు. కొత్తగా కోరేవారైతే నిర్ణీతఫారంలో దరఖాస్తులు పెట్టుకోవలసిందే వీళ్ళు తన తండ్రి చనిపోతోయేముందు పనిచేసిన కార్యాలయం అధిపతినుండి తనతండ్రి ఉద్యోగంచేస్తూ మరణించినట్టు సర్టిఫికెట్ పొంది దరఖాస్తుతోజతపరచాలి. విద్యార్థితండ్రిచనిపోయిన తేదీని సర్టిఫికెట్‌లో పేర్కొనటం అవసరం.

యుద్ధ, ముర్షీద్‌జాదా పొడిగింపులు: ఈస్కాలర్ షిప్‌ల పొడిగింపుకోసం విద్యార్థులనుండి విద్యాసంస్థల అధిపతులే దరఖాస్తులు తీసుకొని, వారి రిమార్కులు వ్రాసిన తరువాత ఆగస్టు 15 లోగా విద్యాశాఖ డైరెక్టరుకు పంపుతారు.

సామూహిక ప్రార్థన సమావేశము

గోషామహల్ ఆర్యసమాజ్ భవనంలో నిన్న జరిగిన సామూహిక ప్రార్థన సమావేశంలో శ్రీయుతులు ఎన్. బాలసుబ్రహ్మణ్యం, (గాంధీ సార్మకనిధిత్వ ప్రచారక్) ప్రేంరాజాజీ, వందేమాతరం రామచంద్రరావు ప్రసంగించారు. ఈ ప్రముఖులు చేసిన ఉపన్యాసాలలో గాంధీజీ త్యాగమయ జీవితాన్ని ఆయన అనుసరించిన పద్ధతులను వివరించి జాతిపిత సూచించిన సత్యము అహింసలను దేశవ్యాప్తం చేయుటకై అందరు పూనుకోవాలని ఉద్బోధించారు.

1969 బాండులు, 1981 ఋణం

మరో రు. 100 కోట్లు జారీ

న్యూఢిల్లీ, జులై 17

1969 జులై 1 వ తేదీన తిరిగి ఇచ్చేటువంటి నూటికి 8న్నర వంతుల వడ్డీగల మరికొన్ని బాండులను, 1981 జులై 24న తిరిగి చెల్లించే నూటికి 4 వంతుల వడ్డీగల ఋణాన్ని జారీ చేయడానికి భారత ప్రభుత్వము నిర్ణయించినదని కేంద్రఆర్థికమంత్రిత్వ శాఖ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ఆ ప్రకటనలో ఇంకా ఇలా వుంది:- ఇందుకు చందాలు నగదు రూపములోగాని, చెక్కుల రూపములోగాని, 1961 నూటికి రెండున్నర వంతుల వడ్డీగల ఋణపత్రాలనుగాని హైదరాబాదు (నూటికి 3 వంతులు) ప్రభుత్వము 1961 వరకూ గడువుతో 1951 లో జారీ చేసిన పత్రాలను గాని పంపవచ్చును.

చందాలు 1961 జులై 24 నుంచి 26 జులై 1961 వరకూ స్వీకరించబడతాయి. నిర్ణయించిన మొత్తము రు. 100 కోట్లు పూర్తి అయితే ఆ లోపుగానే ముందుతెలియ పరచకుండా చందా చారుల జాబితాలు మూసివేయబడతాయి. ప్రకటించిన మొత్తముపైన నూటికి 10 వంతుల చందాలను స్వీకరించే హక్కు ప్రభుత్వానికి వున్నది. 1961 వ సంవత్సరపు రెండున్నర శాతము ఋణము, 1951-61 3 శాతము వడ్డీగల హైద్రాబాదు ఋణాల తాలూకు సెక్యూరిటీలను సరైన విలువకు దీనికింద మార్పుకోడానికి అనుమతించ బడుతుంది. ఆ విధముగా మార్చుకున్న వాటి మీద వడ్డీ 1931 జులై 31 వ తేదీ వరకూ ఇస్తారు. జారీచేయనున్న సెక్యూరిటీలపై 1961 జులై 24 నుంచి వడ్డీ వస్తుంది. 1969లో తిరిగివచ్చే 3 న్నర శాతము వడ్డీ బాండ్లపై 1961 జులై 24 నుంచి 1961 డిసెంబరు 31 వరకూ అయిన వడ్డీ 1962 జనవరి 1 టవ తేదీన ఇస్తారు. 1981లో తిరిగి ఇచ్చే 4 శాతము వడ్డీగల ఋణము విషయములో వడ్డీ అర్ధ సంవత్సరానికొకసారి జనవరి 24 న, జులై 24 న ఇస్తారు. కొత్త సెక్యూరిటీలపై వచ్చే వడ్డీకి 1922 ఆదాయపు పన్ను చట్టం మేరకు ఆదాయపు పన్ను విధిస్తారు.

పైన పేర్కొన్న బాండ్లు, ఋణాలకూ దరఖాస్తులు యీ క్రింది చోట్ల స్వీకరిస్తారు. 1. బెంగుళూరు, బొంబాయి, కలకత్తా, మద్రాసు, నాగపూర్, న్యూఢిల్లీలలోని రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా కార్యాలలోనూ. 2. ప్రభుత్వ కలాపాలను నిర్వహించే స్టేటు బ్యాంకు ఆఫ్ హైదరాబాదు బ్రాంచీల లోనూ, మహారాష్ట్రములోని మన్వాఢ్, పూర్లి విజయనాథ్, సాయలూలలోనూ, మైసూర్ రాష్ట్రములోని షహాబాద్‌లోని బ్రాంచీలలోనూ, 3. బెంగుళూరు, మంగుళూరు, గుల్బర్గాలు మినహాగా మైసూరు రాష్ట్రములోని స్టేటు బ్యాంకు ఆఫ్ మైసూరు బ్రాంచీలలోనూ, 4. పై 1, 2 3 లక్రింద పేర్కొన్న చోట్లు మినహాగా మంగుళూరు లీస్టీ, భారత దేశములోని ఇతర అన్నిచోట్ల గల స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచీలలోనూ.

డిహింగ్‌నది వరదలవల్ల అస్సాం ట్రంక్ రోడ్డుకు గండి

దిబ్రూగర్, జులై 17

డిహింగ్ నది వరదలు అస్సాం ట్రంక్ రోడ్డుకు గండికొట్టాయి. ఇందువల్ల దిబ్రూగర్, నహర్ కాటియాలు మిగతా రాష్ట్రంతో వేరుచేయబడినటులైంది.

ఈ 20 అడుగుల పొడవు గండిని పూడ్చడానికి పబ్లిక్ వర్క్స్ శాఖ కృషి చేస్తున్నది. నహర్ కాటియాను దిబ్రూగర్, డిగోబి మోరన్‌ల నుండి కలిసే అన్ని రోడ్లు వరద నీటితో మునిగిపోయినవి.

చరణ్‌జీత్ సింగ్

ఆంగ్లేయ విద్యార్థులతో ఉత్తర ధ్రువ యాత్ర

లండన్, జులై 17

ఈ నెల 27 వ తేదీన న్యూకాజిల్ నుంచి ఉత్తర ధ్రువమునకు వెళ్ళనున్న 68మంది ఆంగ్ల విద్యార్థుల యాత్రలో అయిదుగురు "అతిథులు" కూడా పాల్గొంటారు. వారిలో ఒకరు ఢిల్లీ విద్యార్థి చరణ్ జీత్ సింగ్-వయస్సు 19 సంవత్సరాలు. యాత్రలో పాల్గొనే విద్యార్థుల వయస్సు 17-21 సంవత్సరాల మధ్య ఉంటుంది. యాత్రకు డాక్టరు జాన్ పేయిన్ నాయకత్వం వహిస్తారు. చరణ్ జీత్‌సింగ్ తండ్రి భారత సైనికోద్యోగి-ఇప్పుడు బ్రిటనులో అసోసియేటెడ్ ఎలెక్ట్రికల్ ఇండస్ట్రీస్‌లో పనిచేస్తున్నారు.

ఇండియా ఆర్థికాభివృద్ధి కృషి

యు.ఎస్. అనుభవాలు తోడ్పడుతాయని

మద్రాస్ మంత్రి సి.సుబ్రహ్మణ్యం

షికాగో, జులై 17

ఇండియా తన ఆర్థికాభివృద్ధికి కృషి చేయటంలో అమెరికా అభివృద్ధిలో జరిగిన జయాపజయాలు రెండూ ఉపయోగపడతవని మద్రాసు ఆర్థికమంత్రి సి. సుబ్రహ్మణ్యం ఇక్కడ మధ్యపశ్చిమ పారిశ్రామిక ప్రదేశాలను సందర్శిస్తున్న సందర్భంలో అన్నారు.

శ్రీసుబ్రహ్మణ్యం జులై 12 న అమెరికన్ కార్లపరిశ్రమ ముఖ్య పట్టణం- డెట్రాయిట్ నుంచి షికాగో వచ్చారు. డెట్రాయిట్‌లో పారిశ్రామికులను, విద్యావేత్తలను, నగర ప్లానింగు నిపుణులను ఆయన కలుసుకొన్నారు.

జూన్ 15 నుంచి మద్రాసు ఆర్థిక మంత్రి అమెరికాలో ఆరు వారాల పర్యటన చేస్తున్నారు.

"పారిశ్రామిక సమాజం ఎట్లా పని చేస్తుందో డెట్రాయిట్‌లో చూచాను. మిషిగన్ యూనివర్సిటీలో సాంఘిక శాస్త్రాన్ని లోతుగా బోధించటం గురించి తెలుసుకొన్నాను. పైసమాజాన్ని గురించిన పరిశీలన ఈ సాంఘిక శాస్త్రబోధన" అన్నారాయన.

"ఇండియా పారిశ్రామికాభివృద్ధి కృషి చేస్తున్నది. ఈ కృషిలో అమెరికాకు ఎదురైన సమస్యల వంటివే ఇండియాకు రాకతప్పదు. మిషిగన్ వెళ్లివచ్చిన తరువాత అటువంటి నివారించవలసిన సమస్యలను గురించి తెలుసుకొన్నాను.

"ఉదాహరణకి పరిశ్రమలన్నిటినీ ఒకే ప్రాంతంలో కుప్పగా పెట్టటంవల్ల తరువాత తరువాత సమీప నివాస ప్రాంతాలు మురికిప్రాంతాలు అయ్యే ప్రమాదం ఉన్నది. పరిశ్రమల అభివృద్ధికి పథకం వేసేటప్పుడు కార్మికులకు వాసయోగ్యమైన నివాసాలు ఏర్పాటుకు వీలుండేట్లు చూడాలి" అన్నారాయన.

ఈ విషయంలోనూ ఇంకా అనేక పారిశ్రామిక రంగాలలోనూ అమెరికా అనుభవాలు ఇండియాకు ఉపయోగపడగలవని శ్రీసుబ్రహ్మణ్యం భావిస్తున్నారు.

ఆయన ఇక్కడ సైన్సు, పరిశ్రమల మ్యూజియంలో అర్ధరోజు గడిపారు. ఇది అమెరికాలో గొప్ప మ్యూజియాలలో ఒకటి.

అమెరికా విద్యావిధానాన్ని గురించి వ్యాఖ్యానిస్తూ శ్రీసుబ్రహ్మణ్యం వేసవిలో అనేకమంది టీచర్లు యూనివర్సిటీలకు వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించు కొనటానికి యత్నించటం తనకెంతో నచ్చిందన్నారు.

విద్యాబోధనకు టెలివిజన్ ఉపయోగాన్ని కూడా ఆయన పరిశీలించారు. విమానంలో టెలివిజన్ ప్రసార కేంద్రంపెట్టి ఆకాశంనుంచి చుట్టుపట్ల పాఠశాలలకు బోధనచేసే పద్ధతివలన ఆయనకు ఆశ్చర్యం కల్గించింది. ఇందువల్ల కొన్ని వందలమైళ్ల దూరంవరకు టెలివిజన్ పాఠాలు ప్రసారం చేయవీలవుతున్నది.

"ఇండియావంటి పెద్దదేశానికి ఈ ఆకాశ టెలివిజన్ పద్ధతి ఉపయోగంగా కనపడుతున్నది" అన్నారాయన.

షికాగోనుంచి మద్రాసు ఆర్థిక మంత్రి పశ్చిమ నగరాలు చూడవెళ్ళుతారు. హవాయిలో మూడు రోజులుంటారు.

బుల్ఢానా జిల్లా గ్రామంలో దొంగలదాడి

ఒక కుటుంబమంతా బలి

నాగపూర్, జులై 17

బుల్ఢానా జిల్లాకు చెందిన అంద్రి అనే గ్రామంలో 9మంది సభ్యులుగల ఒక కుటుంబము యావత్తు దారిదోపిడి దార్లచేతులలో హతమైనది. గత శనివారంనాడు యీ దుండగులు హతులైన పైతొమ్మిదిమంది వుంటున్న యింటిపై దాడిచేశారని దాని ఫలితముగా విషాద సంఘటన జరిగిందని యిక్కడికి యీ రోజున అందిన వార్తలవల్ల తెలుస్తున్నది. మృతులైన వారిలో 8 మాసాల పసిగుడ్డు కూడా వున్నదని వార్తలలో పేర్కొనబడింది దాడిచేసిన వారి జాడలుయేమీ బోగట్టాలో తెలుపలేదని యింటిని దోచుకొని యీ అకృత్యానికి పాల్పడ్డారని వాటిలో చెప్పబడినది యీవిషయమై యిపుడు పోలీసు దర్యాప్తు జరుగుచున్నది.

పూనా వరద బాధితులకు రు. 50 వేలువిరాళం

పోలాపూర్, జులై 17

పూనా వరద బాధితుల సహాయార్థం పోలాపూర్ ఛేంబర్ ఆఫ్ కామర్స్ రు. 50 వేల విరాళాల సేకరించింది ఇంకా వరద బాధితులకై ఈ ఛేంబర్ వస్త్రాలను, ఆహారధాన్యాలను ప్రోగుచేసింది.

11 సెప్టెంబర్ నుండి 2 అక్టోబరు వరకు సర్వోదయ మాసం

లోకసేవకులు, సర్వోదయ మండలిసభ్యులకయి కార్యక్రమం

విజయవాడ, జులై 17

ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి కార్యవర్గం ఈమధ్య విజయవాడలో సమావేశమయినప్పుడు వినోబా గాంధీ జయంతులగూర్చి ఈదిగువనిర్ణయాన్ని తీసుకున్నది:-

పూజ్యవినోబా జయంతి 11 సెప్టెంబరునుండి, మహాత్మాగాంధీ జయంతి 2 అక్టోబరువరకు సర్వోదయ మాసముగా ప్రదేశములో జరుపుటకు ఈ మాసములో ప్రతి లోకసేవకుడు, సర్వోదయ మండలి సభ్యులు నిర్మాణ సంస్థలలో సంబంధం యేర్పాటు చేసుకొని కనీసము ఒక వారం రోజుల పాటైన పదయాత్రలు ఏర్పాటుచేసి సర్వోదయ తత్వ ప్రచారము, సర్వోదయ సాహిత్య విక్రయము, భూదాన పిణీ మద్యనిషేధ కార్యక్రమము, సూత్రాంజలి సేకరణ మొదలగు కార్యక్రమాలు నడుపవలెను.

సర్వోదయ ఉద్యమంలో పనిచేసే కార్యకర్తలకు సర్వోదయ సిద్ధాంతాలను కార్యక్రమాన్ని సాధించవలసిన లక్ష్యాన్ని అవలంబించవలసిన మార్గాలను బోధించటానికి ఒక శిక్షణ శిబిరము ఆగస్టు చివర వారములో లేక సెప్టెంబరు మొదటివారములో గ్రామసేవా కేంద్రము శివరాంపల్లిలో ఏడురోజులపాటు నిర్వహించుటకు ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి కార్యవర్గంచే నిర్ణయించబడినది.

నాగార్జున సాగర్ నిర్మాణము వలన 18 గ్రామాలు ప్రాజెక్టులో మునిగిపోనున్నవి. యీ గ్రామాలపునరావాసము గురించి సమావేశములో చర్చించబడినది. ఆ గ్రామాలరైతుల కష్టనిష్ఠురములను పూర్తిగా విచారించి మరియు వారితో సంప్రదించి యీ విషయముపై ప్రభుత్వం వారితో ఉత్తరప్రత్యుత్తరములు జరుపుటకు నిర్ణయం చేసుకోబడినది.

సర్వోదయ ఉద్యమంలో పనిచేసే కార్యకర్తల పిల్లలకు శిక్షణకు అరోగ్యమునకు తగు యేర్పాటు చేయు నిమిత్తము ప్రత్యేకనిధి నొకదానిని యేర్పాటు చేయుటకు సమావేశములో నిర్ణయించబడినది.

ఎన్నికలు- ఓటర్ల కౌన్సిళ్ళు: అఖిలభారత సర్వసేవా సంఘం వారు రానున్న సార్వజనిక ఎన్నికలు, ఓటర్ల కౌన్సిళ్ళను గురించి గోలక్‌గంజ్‌లో చేసిన ప్రస్తావనను, రాష్ట్ర సర్వోదయ మండలి ఆమోదిస్తూ, ఓటర్ల కౌన్సిళ్ళను ఏర్పాటు చేసుకొనుటకు రాష్ట్రప్రజలను కోరుచున్నది.

1. లోకసేవకులు యీ ఓటర్ల కౌన్సిళ్ళను ఏర్పాటు చేయవచ్చును. కాని వారు పార్టీలను గురించి గాని అభ్యర్థులను గూర్చిగాని ప్రచారము చేయరాదు.

లోకసేవకులు ఎన్నికలలో దురాగతములు రాకుండుటకు గాను యీ క్రింది విధమగు సమన్వయ ప్రయత్నములు చేయవచ్చును.

అభ్యర్థులను పోటీలనుండి

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

బుధవారం, జులై 19

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్, 6-35 భక్తిరంజని, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 వి. బాలసుబ్రహ్మణ్య భాగవతర్, 7-45 సంగీతశిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీతశిక్షణ, 8-45 ప్రసార సమాప్తి.

మ: 11-40 ఉన్నత పాఠశాలలకు (తెలుగు), 12-10 ఉన్నతపాఠశాలలకు (ఉర్దూ), 12-30 శ్రామికుల కార్యక్రమం (విజయవాడ నుండి రిలే), 1-00 మహిళా సమాజం, 1-30 సి. ఎస్. రామలింగం: సితార్, 1-50 తె-వా 2-00 హైదరాబాద్ బి వరె, 2-10 ఉ-వా, 2-30 హైదరాబాద్ బి వరె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ఉర్దూలో కదంబ కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 వర్ణరంగము (హిందీ), 7-30 శ్రోతలు కోరిన పాటలు, 8.00 లయతప్పినమనుష్యులు వాటిక రచన: త్రిపురనేని గోపీచంద్, 8-30 ఆంగ్ల లో 8-45 సి. ఎస్. రామలింగం: సితార్ రాగ్ హంసధ్వని, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 (ఢిల్లీ నుండి రిలే), 9-50 బృందగానం, 10-00 సి. ఎస్. రామలింగం: సితార్ రాగ్ శివరంజని, 10-15 సుబద్ధ సంగీత్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వరె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ [7140 కిలోసై]

మ: 11-40 హైదరాబాద్ ఎ వరె, 12-10 క్లారినెట్: నిలయవిద్యాంసుడు, 12-30 హైదరాబాద్ ఎ వరె, 2-00 వి. బాల సుబ్రహ్మణ్య భాగవతర్, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (499) కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వరె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 హైదరాబాదు ఎ వరె, 9-15 సంగీత నాటక గీతాలు: వేణుకుంజము. 9-30 హైదరాబాద్ ఎ వరె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 శుభోదయం, 6-35 భక్తిరంజని (హైదరాబాదునుండి రిలే) 6-55 ప్రసారవిశేషాలు, 7-00 తె-వా, 7-15 హైదరాబాదు వరె. 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ: 11-30 లలిత సంగీతం, 11-40 ఉన్నత పాఠశాలలకు, (హైదరాబాద్ నుండి రిలే), 12-10 వీణ: నిలయ విద్వాంసుడు, 12-30 శ్రామికుల కార్యక్రమము 1-00 మహిళా సమాజం (హైదరాబాద్ నుండి రిలే), 1-30 శిష్టసర్వశాస్త్రి: వయొలిన్, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సా: 6.00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 బొమ్మరిల్లు పాటలు, 7-45 లలిత సంగీతం: చిత్తూర్ వి. జయరామ్, 8-00 నాటిక (హైదరాబాదు నుండిరిలే), 8-30 ఎ. ఐ. ఆర్. వాద్యబృందం, 8-45 సన్నిహిత సంగీత సంప్రదాయాలు నిర్వహణ: ఎస్. కృష్ణస్వామి, 9-00 ఆం-వా. 9-15 లలిత సంగీతం: చిత్తూర్ వి. జయరామ్, 9-30 ఆంగ్లంలో 9-50 శిష్ట సర్వశాస్త్రి: వయొలిన్, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

ఉద్యోగపు ఖాళీ

మెకానిక్ కమ్ బాయిలర్ అటెండెంట్ కావలెను. వెల్డర్ బాయిలర్స్‌లో అనుభవ మున్నవారికి ప్రాధాన్యత. బాయిలర్ అటెండెంట్స్ సర్టిఫికెట్ అవసరము లేదు. పూర్తి వివరములతో దరఖాస్తులు పంపండి.

కమర్షియల్ కెమికల్ కంపెనీ
B-14, ఇండస్ట్రియల్ ఎస్టేట్
సనత్‌నగర్, హైదరాబాద్-18.
A. A.

హలో మోటారిస్ట్స్!

మరల ఇప్పుడు మేము మీసర్వీసులోవున్నాము.

అన్ని విధములైన రిపేర్లకు, అప్‌హోల్‌స్ట్రీవర్కు, బ్యాటరీ చార్జింగ్, పెయింటింగ్ మొదలగువాటికి మీ కార్లను, జీపులను ట్రక్కులను పంపించండి.

అదనపు చార్జీలేకుండా మిమ్ముల తృప్తి పరచెదము.

రిలయన్స్ ఆటోమోబైల్స్

ఫతేమైదాన్ : హైదరాబాద్-(ఆం. ప్ర.)
(K. P.) ఫోన్: 2761.

పోచంపల్లి చేనేత పారిశ్రామిక సహకార సంస్థ నూతన కార్యవర్గము

హైదరాబాదు, జులై 17

పోచంపల్లిలోని చేనేత పారిశ్రామిక సహకార సంస్థ 10 వ సర్వసభ్య సమావేశం యీ నెల 12న అక్కడి వినోబా మందిర్‌లో శ్రీ వి. రామలింగం అధ్యక్షతన జరిగింది. శ్రీ ఆర్. ఎస్. మహేంద్రకర్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ చేసిన ప్రసంగములో ప్రజలు కోరుకొనే సరికొత్త (డిజైన్‌లను) నమూనాలను తయారుచేసి అందచేసి వారి అవసరాలను తీర్చాలని చెబుతూ భారత ప్రభుత్వము ఈ వస్త్రముల వ్యాపారములో విదేశీ మార్కెట్‌లో స్థానము సంపాదించాలని కృషిచేస్తున్నదన్నారు. గుడ్డల అద్దకము విషయంలో కొత్తరంగాలను కనిపెట్టడంలో విదేశాలు పేరుపొందాయని యీ సందర్భంలో అమెరికా ప్రత్యేక స్థానమాక్రమించి ఉన్నదని ఆయన పేర్కొన్నారు. తర్వాత సహకార సంస్థల ఇన్‌స్పెక్టర్ శ్రీ రామచంద్రారెడ్డి మాట్లాడారు. సమావేశానికి ముందు శ్రీ రామచంద్రారెడ్డి సహకార పతాక నెగురవేశారు.

సమావేశంలో సభ్యులు వార్షిక ఆదాయ వ్యయాల నివేదికను ఆమోదించి, పరిశ్రమకు సంబంధించిన వివిధ అంశములపై తీర్మానములు చేశారు. సంస్థ నూతన కార్యవర్గానికి జరిగిన ఎన్నికలలో యీ క్రిందివారు ఎన్నికైనారు:

అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్రీయుతులు బోగా రామలింగం, లక్ష్మీనారాయణ, కార్యదర్శి కోశాధికారి శ్రీ దోర్నాల లక్ష్మయ్య, కర్నాటి హనుమంతు, యీ 7 గురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు. వందన సమర్పణతో సమావేశము ముగిసింది.

అపస్మారానికి కొత్తమందు

వాషింగ్‌టన్, జులై 17

ఇంతవరకూ గ్లూటామా అనే నేత్రవ్యాధికి వాడుతున్న "డయమక్స్ ఆసిటాజాలనమైడ్" అనే ఔషధాన్ని ఇప్పుడు అపస్మారాని (ఎపిలిప్సీ)కి కూడా ఉపయోగిస్తున్నారు. హూస్టన్ (టెక్సాస్)లోని బ్లూ బర్డ్ సర్కిల్ చిల్డ్రెన్స్ క్లినిక్‌లో గతఅయిదేళ్ళుగా 178 మంది అపస్మార రోగులకు ఆ మందును వాడి, మూర్ఛలు వగైరా ఎక్కువ పర్యాయాలు రాకుండా అరికట్టడంతోపాటు తీవ్రతను కూడా తగ్గించినట్లు కనిపెట్టారు. డయమక్స్ మెదడులో కార్బన్ డయాక్సైడును పెంపొందింపచేసి అపస్మారం తగ్గిపోయేటట్టుగా నరాలమీద పనిచేస్తుంది.

మర్రిగూడెంలో 9 వ తరగతి ప్రారంభోత్సవము

దేవరకొండ, జులై 17

9-7-1961 సాయంత్రం 4 గంటలకు మర్రిగూడెము గ్రామము తా॥ దేవరకొండ (జిల్లా చింతలపల్లి) లో జిల్లా పరిషత్తు ఛెయిర్మన్‌గారైన శ్రీ జి.యస్. రెడ్డిగారి కరకమలములతో స్థానిక పాఠశాలలో 9 వ తరగతి ప్రారంభోత్సవము చేయబడినది.

సాయంత్రము 6 గంటలకు బహిరంగసభ జరిగినది. సభాధ్యక్ష పీఠమును శ్రీ పట్టాభి రామారావు, చింతపల్లి సమితి ప్రెసిడెంటుగారు అలంకరించిరి.

శ్రీ రాకొండ నారాయణరెడ్డి గ్రామపంచాయతి మెంబరు గ్రామము తరపున శ్రీ జి. ఎస్. రెడ్డి జిల్లా పరిషత్తు చైర్మన్‌గారికి సన్మానపత్రమును సమర్పించారు. గ్రామ యువకర్షక సంఘము తరపున శ్రీ పట్టాభి రామారావుగారికి, విద్యా కమిటి తరపున శ్రీ గడ్డంపల్లి నారాయణరెడ్డి ఎం. ఎల్. ఏ. గారికి, పంచాయతి తరపున శ్రీ జి. యస్. రెడ్డి ఛెయిర్మన్ జిల్లా పరిషత్తుగారికి వస్త్రములు సమర్పింపబడినవి.

జిల్లా పరిషత్తు సెకండరీ స్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ అనంతరామయ్యగారిచే పాఠశాల నివేదిక చదువబడింది. గ్రామ విద్యా కమిటి ఉపాధ్యక్షులైన శ్రీ పొగుగోటి మాధవరావుగారు మాట్లాడుతూ 1954 సం॥తో 5 వ తరగతి ప్రారంభించబడి ఈ పాఠశాల దినదినాభివృద్ధి పొందుతూ ఇప్పటికి ప్రజల సహకారం వల్ల మరియు భగవంతుని కృపతో ఉన్నత పాఠశాలకు పునాది వేయబడినదని, ఇదేశాకుండ గ్రామములో ఒక "ప్రాథమిక" విద్యాకేంద్రము, "ఒక కమ్యూనిటీ హాలు" సాధించుకొన్నామని తెలిపారు.

రోడ్డు, నీరు సౌకర్యము, విద్యుచ్ఛక్తికొరకు శ్రీ డి.యస్. రెడ్డిగారిని, శ్రీ పట్టాభి రామారావుగారిని, శ్రీ గడ్డంపల్లి నారాయణరెడ్డి ఎం.ఎల్.ఏ. గారిని కృషిచేసి అట్టి సౌకర్యములు కలిగించుమని కోరుతూ మరియు గ్రామప్రజలసహకారముతో కట్టబడిన పాఠశాల భవనమునకు జిల్లాపరిషత్తు, చింతపల్లి సమితినుండి డబ్బు ఇప్పించవలసినదిగా కోరారు.

తర్వాత చింతపల్లి బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారు మాట్లాడుతూ "మానవుని, మానవునిగా గుర్తించే కొరకు ప్రజలు ముందుకు పురోగమిస్తుంటే వారిఅభివృద్ధికొరకు పూర్తి సహకారము చేయుటకు సి.డి బ్లాకులు ఏర్పరుపబడినవని" అందువల్ల మేము మీ గ్రామము అభివృద్ధికొరకు మీరు ముందుకు వస్తుంటే పూర్తి సహకారం చేయుటకు ప్రయత్నించెదము అని వాగ్దానం చేశారు.

దేవరకొండ తాలూకాఎం.ఎల్.ఏ. శ్రీ గడ్డంపల్లి నారాయణరెడ్డిగారు మాట్లాడుతూ గ్రామ ప్రజల తరపున శ్రీ మాధవరావుగారు చెప్పినటువంటి రోడ్డు, నీరు, విద్యుచ్ఛక్తి ఏర్పాటు అవసరమన్నారు. శ్రీ జి. ఎస్. రెడ్డి, పట్టాభి రామారావు, మాధవరావు గారలు మాట్లాడారు.

మల్లవోలులో పాఠశాల ప్రారంభోత్సవం

మచిలీపట్నం, జులై 17

మల్లవోలులో జిల్లా పరిషత్ మాధ్యమిక పాఠశాలకు ప్రారంభోత్సవము గూడూరు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ యిరగడ్డ నిరంజనరావుగారు జరిపిరి.

శ్రీ పిన్నింటి పైదేశ్వరరావుగారు ఎం. ఎల్. ఏ. జాతీయ పతాకోత్సవము జరిపిరి. ఈసభకు శ్రీ వి. నిరంజనరావుగారు అధ్యక్షత వహించిరి.

శ్రీ పైదేశ్వరరావుగారు ఉపన్యసిస్తూ దేశంలో పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులు ఏర్పడిన తరువాత నిరక్షరాస్యతని నిర్మూలనకెక్కువ దోహదం కలుగుతోందన్నారు.

తూర్పు కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారి శ్రీ వీరయ్యగారు మాట్లాడిన తరువాత పంచాయతీ అధ్యక్షులు శ్రీ తుమ్మలగుంట నాగభూషణంగారి వందన సమర్పణతో కార్యక్రమము ముగిసెను.

తెలుకపల్లి ఇత్తడి, రాగి పారిశ్రామికుల సంఘం

తెలుకపల్లి, జులై 17

ఈ మధ్య తెలుకపల్లి ఇత్తడి, రాగి పారిశ్రామికుల సమావేశం జరిగెను.

సమావేశమునకు వి. విశ్వనాథం గారు అధ్యక్షత వహించిరి. కన్వీనర్ ఎ. కొమారస్వామిగారు సమావేశం జరుపుటకు గల కారణములను వివరించిరి.

నారవరం బిక్షమయ్య సికింద్రాబాదుగారు సంఘం యొక్క లాభములను వివరించుతూ గా. శ్రీ వై. ఎస్. రావు ఎం. యల్. సి. గారి నాయకత్వములోఈసంఘములు అభివృద్ధి పొందగలవని తెలిపిరి. ఎన్నుకోబడిన కార్యవర్గం ఇది:-

అధ్యక్షులు ఎ. రజితమూర్తి కార్యదర్శి ఎ. కొమారస్వామి కోశాధికారి ఎ. విశ్వనాథముఇంకా అయిదుగురు కార్యవర్గసభ్యులు ఎన్నికైరి.

ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ తరగతులు

గూడూరు, జులై 17

గూడూరు పంచాయతీ సమితిలో గల ప్రాథమికోపాధ్యాయులకుప్రణాళికలో పొందుపరచబడిన వివిధ రంగములలో ప్రాథమిక సూత్రములను గూర్చి తెలియజేయుటకు పెడన, గూడూరు, మల్లవోలు గ్రామములలో ప్రత్యేక శిక్షణతరగతులుజరుపబడెను. ఆ తరగతులు 5 రోజులపాటు జరుపబడి సమితి విస్తరణాధికారులు, వ్యవసాయము, పశుపోషణ, సహకారము, గ్రామ పరిశ్రమలు, విద్య, సాంఘిక విద్య, స్త్రీసంక్షేమము, ఆరోగ్యము, గ్రామ పారిశుద్ధ్యము, పంచాయతీ పరిపాలన గురించి విపులముగాచెప్పిరి. ఉపాధ్యాయులు ఆయారంగములలో వారికిగల సందేహములను నివృత్తి చేసుకొనిరి. వారాంతములో విద్యా విస్తరణాధికారులు ఉపాధ్యాయులను పరీక్షించిరి. ఈతరగతులు ఉపాధ్యాయులలో విజ్ఞానాభివృద్ధికి ఇతోధికముగా తోడ్పడినవి.

ప్రాణేశ్వర వ్యాపారాలు.

మెసర్స్ కల్వ సూర్యనారాయణ
ఉస్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు
ఫోన్ నెం. 4412
హైదరాబాద్, జులై 17
(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్కులు బియ్యం	57-00 61-50
గుజ్జులు ,,	61-00 68 00
నెం 19 నెంబర్లు	53-00 61-50
దొడ్డు బియ్యం	55-00 56-50
గర్కులు	54-0 55-00
నానకరాంలు	61-00 68-00
బంగారుతీగెలు	65 00 67.00
గొట్టెబియ్యం	50-00 58-00
24 నెంబర్లు	65-00 67-00
ఎస్. కె. కె. బియ్యం	64-00 66-00
కొత్త సాంబర్లు	68-00 74-50
పాతసాంబర్లు	68-00 77-00
కుసుమబియ్యం	60-00 61-00
పచ్చజొన్నలు	82-00 84-00
పచజొన్నలు	88-00 87-00
తెల్లజొన్నలు	88-00 41-50
వసుపు	120-00 125-00
కందులు పెద్దవి	41-00 48-50
కందులు చిన్నవి	85-00 87-00
మినుములు	54-00 57-50
సెనగలు	43 00 47-00
పెసలు	58-00 58-00
పులవలు	86-00 87-00
తెల్లం	25-00 88-00
మిరపకాయలు	90-00 140-00
చింతపండు	65-00 98-00
పుల్లిగడ్డ	28-00 26-25
యెల్లిగడ్డ	47-00 65-00
తెల్ల నువ్వులు	185-00 165-00
ఆముదాలు	67-00 70-00
ధనియాలు	84 00 90-00
కుసుమలు	58-00 56-00
యిలాతిపల్కు పెద్దది	119-00 123-00
యిలాతికాయ సం॥18	82-00 90-00
బన్సి గోధుమలు	57-00 61-00
శర్బతి గోధుమలు	50-00 55-00
పత్తిగింజలు	82-00 87-00
కందిపప్పు	58-00 59-00
కందిపప్పు చిన్నది	52-00 54-00
సెనగపప్పు	48-00 54-00
మినుపపప్పు	75-00 77-00
పెసరపప్పు	71-00 76-00
పల్కునూనె 10 కిలో	22-44 22-50
కల్నిపిండి	23-75 24-00
అనుములు	26-50 48-00

ఈప్రకారము యీరోజు అయినరలు వ్రాయించినాము. గిట్టిన సరకులు పంపవచ్చును తెప్పించుకోవచ్చును.

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య సిద్ధంబర్ బజారు
ఫోన్ నెం. 4890.

హైదరాబాదు, జులై 17

బంగారము	141-25
ఆర్నోక్ చీరులు	141-50
సవరన్	94-00
వెండి 100 తు.	288-00
చిల్లర	2-87

10 వ సంయుక్త వారం!
సిందూర్ ఫిలిమ్స్ సమర్పించు
ఎవరు దొంగ?
రీగల్-ఖైరతాబాద్.
(వైడ్‌స్క్రీన్)
ఆటలు: 6-00, 9-30.
2 వ వారం!
జై హింద్-సూర్యాపేట్
—ఉదయ పిక్చర్స్ విడుదల.

నేటినుండి గు[illegible]మవరకు
ప్రతి రోజు
సా॥ 2-30 గం॥
ప్రత్యేక మ్యాటినీ
తగ్గింపు రేట్లతో
పాండురంగ మాహాత్మ్యం
తా॥ ఎన్. టి. రామారావు, అంజలీ, వి. సరోజ.
కమల్ టాకీస్
చాదర్‌ఘాట్.

2 వారములు మాత్రమే!
జెమినీ వారి
ఘుంఘట్
(హిందీ)
తా: మీనారాయ్, ఆసాఫ్ రేఖ్, భారత్ భూషణ్, ప్రదీప్ కుమార్, ఆగ, కన్హయ్యలాల్, మినో ముంతాజ్.
18 వ సంయుక్త వారం!
బసంత్-హైదరాబాద్
(కాచిగూడబస్ స్టాండ్ వద్ద.)
(Bahar) ప్రతి రోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

4 వ సంయుక్త వారము
కె. పి. ఆర్. ప్రొడక్షన్స్ వారి:
కన్నకొడుకు

తా: జగ్గయ్య, దేవిక, రామకృష్ణ, కృష్ణకుమారి, రాజవాల, రమణారెడ్డి, బాలకృష్ణ, పేకేటి.
3 రోజులు మాత్రమే.
దీపక్ హైదరాబాద్. 2-45, 6-15, 9-30 గం॥
మినర్వా సికింద్రాబాద్. 6-15, 9-30 గం॥
లక్ష్మి వరంగల్.
(Nima) —పూర్ణా విడుదల.

6 వ సంయుక్త వారం!
భరణీ వారి:
బాటసారి

నిర్మాత, దర్శకుడు: పి. రామకృష్ణ
కమల్ హైదరాబాద్. రాజేశ్వర్ సికింద్రాబాద్. శ్రీనివాస్ వరంగల్.
ఆటలు: 6-00 మరియు 9-30 గం॥
—నవయుగ.

విజయవంతముగా నడుచుచున్నది.
50 వ స్వర్ణోత్సవ వారము
కె ఆసిఫ్స్ **మొగల్-ఎ-ఆజం**

ప్యాలెస్-హైద్రాబాదు.
ప్రతిరోజు 3 ఆటలు: 1-45, 5-45 మరియు 9-30 గం॥
(Bahar) —జెమినీ విడుదల.

1966 లోపుగా 6 మిలియన్ల కిలోవాట్స్ అధిక విద్యుచ్ఛక్తి



భారత దేశంలో ప్రతి గృహమందు ఎలక్ట్రిక్ లైట్లు సమకూర్చుటకు అభివృద్ధి చెందుతూవున్న పరిశ్రమలకు శక్తి-మొదటి మరియు రెండవ పంచవర్ష ప్రణాళికలలో 1975 నాటికి 30 మిలియన్ల కిలోవాట్స్ యిన్‌స్టాల్డ్ జెనరేటర్ కెపాసిటీ సమకూర్చబడినది. మూడవ పంచవర్ష ప్రణాళిక కాలంలో యింకొక 6 మిలియన్ల కిలోవాట్స్ అదనపు వుత్పత్తి చేయాలి.

ఈ పెద్ద మొత్తపు ఎలక్ట్రిసిటీని ఉత్పత్తి జేయుటకు ప్రకృతిని స్వాధీనపర్చుకొని, ఉపయోగించుకోవాలి పెద్ద డాములు కట్టాలి, ఉత్పత్తి కేంద్రములు నెలకొల్పాలి. అటువంటి అనేక ప్రాజెక్టులలో—అనేక యితర పరిశ్రమలలో వలెనే నవభారత నిర్మాణంలో చిరకాలం మన్నుటకు వాడబడినది—ఎసిసి సిమెంట్

ACC

ది అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్
ది సిమెంట్ మార్కెటింగ్ కం. ఆఫ్ ఇండియా లి.

SISTA'S-CMI-34P

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

సాంకేతిక విద్యాశాఖ

1961 ఆగస్టు సెషన్‌కు హైద్రాబాదు, నిజామాబాదు, కాకినాడ పారిశ్రామిక శిక్షణా సంస్థలలో వృత్తిపనుల ప్రవేశములు.

దిగువ నుదాహరించిన పారిశ్రామిక శిక్షణా సంస్థలలో వివిధ వృత్తి పనులకు దరఖాస్తులు కోరబడు చున్నవి:-

ఆంధ్ర ప్రాంతము

పారిశ్రామిక శిక్షణా సంస్థ కాకినాడ

1. కత్తిరింపు, టెయిలరింగ్.
2. పాద రక్షలు.

తెలంగాణ ప్రాంతము

పారిశ్రామిక శిక్షణా సంస్థ, హైద్రాబాద్.

1. కత్తిరింపు, టెయిలరింగ్.
2. సూట్ కేసులు, ఇతర లెదర్ వస్తువుల తయారీ.
3. కేన్ విల్లో మరియు వెదురుపని.
4. ఫ్యాన్సీదుస్తుల చేతి అల్లిక.
5. పులెన్ దుస్తుల చేతి అల్లిక.

పారిశ్రామిక శిక్షణా సంస్థ, నిజామాబాదు

1. కత్తిరింపు, టెయిలరింగ్.

దిగువ నుదాహరించిన వివరముల పేర్కొనుచు తెల్లకాగితము మీద దరఖాస్తులు ఎక్కడ ప్రవేశము కోరెదరో అట్టి పారిశ్రామిక శిక్షణా సంస్థ ప్రిన్సిపాల్‌కు 31-7-1961 లోపు దరఖాస్తులు అందజేయవలెను.

ప్రవేశమునకు దరఖాస్తు ఫారము నమునా

పారిశ్రామిక శిక్షణా సంస్థకు.....

(పూర్తిచేసి సంబంధించిన ప్రిన్సిపాల్‌కు పంపవలెను.)

1. పేరు, ఖాయమైన అడ్రసు...
   * ప్రవేశము తరువాత స్థానికాధికారుల ద్వారా నిరూపించ వలెను.
2. తండ్రి లేక/ గార్డియన్ పేరు, వృత్తి అడ్రసు.
3. సమాచారము పంపుటకు అడ్రసు.
4. వయస్సు (క్రీస్తుశకము ప్రకారము దరఖాస్తు) తేది ప్రకారము.
5. విద్యా యోగ్యతలు (ఎస్. ఎస్. ఎల్. సి లేక సమాన పరీక్ష ప్యాసయిన యెడల పొందిన మార్కులు పేర్కొనవలెను.)
6. పుండేయెడల పూర్వపు వృత్తి అనుభవము:
7. మీరు, నిమ్నతరగతి, కొండజాతి అభ్యర్థి అయివున్నారా! (అవును లేక కాదు అనుసమాధానమివ్వవలెను.) అయివుండేయెడల వివరములు పేర్కొనవలెను.
8. మీరు శాంతిసైక వ్యక్తియా? (అవును లేక కాదు సమాధానము యివ్వవలెను.)
9. మీరు మాజీసైనికుడవా?/ సైనికురాలా? (అవును లేక కాదు సమాధానము యివ్వవలెను.)
10. భారతప్రభుత్వ కార్మిక మంత్రాంగముచే నిర్వహించబడిన (డి. జి. ఆర్ & ఇ) ఏ వృత్తి శిక్షణసంస్థలోనైనా పూర్వము ప్రవేశించి యుంటిరా?
11. 10 వ ప్రశ్నకు అవునని తెల్పేయెడల, శిక్షణ కోర్సు పూర్తిచేయుటకు పూర్వమే సంస్థను విడచుటకుగల కారణముల పేర్కొనుము.
12. స్కాలర్‌షిప్ కోరదలచినయెడల అభ్యర్థి ఆర్థికస్థితి...
    (I) అభ్యర్థి, తనతండ్రి లేక, ఏ యితర బంధువు లేక గార్డియన్‌పైన పూర్తిగా కాని కొంతభాగముకాని ఆధారపడి యున్న యెడల...
    (II) తల్లిదండ్రులు/ గార్డియన్ వెలసరి ఆదాయం.
    (III) తల్లిదండ్రులు/ గార్డియన్‌చే చెల్లించబడు సంవత్సరాదాయపన్ను.
    (IV) తల్లి దండ్రులు/ గార్డియన్‌చే సంవత్సరమునకు తప్పని సరిగా చెల్లించ వలసిన ప్రావిడెంట్ ఫండ్ లేక ఇన్స్యూరెన్స్.
    (V) అభ్యర్థి మరియు తల్లి దండ్రులు/ గార్డియన్ నివసించు చున్నది. స్వంత గృహమా లేక కిరాయ గృహమా?
    (VI) తల్లి దండ్రులు/ గార్డియన్‌మీద ఆధారపడి వున్న సభ్యులు సంఖ్య.
    (VII) అభ్యర్థిపై ఆధారపడివున్న సభ్యుల సంఖ్య.
(13) ప్రాధాన్యత క్రమములో శిక్షణ పొందుటకు అభ్యర్థి కోరబడునట్టి వృత్తి.

1. _____ 2. _____
3. _____ 4. _____

పైన పేర్కొనబడిన 1 నుండి 12 అంశములలో యివ్వబడిన సమాచారము నాకు తెలిసినంత వరకు సమ్మకమైనదని నిరూపించు చున్నాను.

శిక్షణకు ఎన్నికయ్యేయెడల ఏ సంస్థలో కాని లేక ఏ కేంద్రములో కాని నన్ను పంపించేయెడల అచ్చట శిక్షణ పొందుటకు నేను సిద్ధముగా నున్నాను.

"కాషన్‌మనీ" రు 10/- చెల్లించుటకు నేను సిద్ధముగా వున్నాను. మరియు నాకు అప్పచెప్పిన పరికరములు, వస్తువుల తగిన జాగ్రత తీసుకొనుటలోను, కోర్సు పూర్తి అగుటకు పూర్వము నా శిక్షణను విరమించుననియు కేంద్రము యొక్క నిబంధనల పాటించగలను. శిక్షణలోని నియమములు నిబంధనల క్రమముగా నిర్వహించని యెడల శిక్షణలో నాకు అయిన ఖర్చులు లేక ఉద్దేశించిన డబ్బును నానుండి రాబట్టుకొనుటకు ప్రభుత్వమువారు హక్కుగలిగి యున్నారని అంగీకరించెదను. కేంద్రములో ప్రవేశించు సమయమున నిర్ణీత ఫారములోగల నిబంధనలు పూర్తిచేసియివ్వగలను మరియు యీ సందర్భమున నా తల్లి దండ్రులు/ గార్డియన్ మరియు తగిన ఏ ఇతర వ్యక్తినుండియైన సెక్యూరిటీల నిచ్చుటకు సిద్ధముగా నున్నాను. ప్రాస్పెక్టసులోగల అభిరుచి పరీక్షలో తప్పినను శిక్షణా నిర్వహణలో ఎట్టి ఆటంకము చూపించను.

తేది: _____ _____ అభ్యర్థి సంతకము.

శిక్షణ మరియు వయస్సు:- వృత్తి విద్యల శిక్షణ ఒక సంవత్సర కాలముగలదు. శిక్షణ అభ్యర్థులు 1-8-1961 తేది 16 వ వత్సరముల వయస్సు నిండియు 25 సంవత్సరములు పూర్తి చేయని వయస్సుగలిగి యుండవలెను. రాష్ట్రములోని మాజీ సైనికులు వయః పరిమితి లేక ప్రవేశమునకు అర్హతగలిగి యుందురు. నిమ్న తరగతులు, కొండజాతుల అభ్యర్థులకు 3 సంవత్సరముల ఎక్కువ వయస్సు సడలింపబడును.

యోగ్యతలు:- పై కోర్సులకు ప్రవేశము కోరదలచినట్టి అభ్యర్థులు దిగువ చూపబడిన 2 తరగతులవారు ఎస్. ఎస్. ఎల్. సి. లేక దానికి సమానమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తించబడిన ఎట్టి సమాన పరీక్షయైన ప్యాసయి వుండవలెను.

దరఖాస్తుదారులు మరో విధముగా తగినవారై యుండేయెడల వయస్సు విద్యా యోగ్యతలలో సడలింపు యివ్వవచ్చును.

రాష్ట్రములోని ఆంధ్ర ప్రాంతీయ నివాసులైన అభ్యర్థులు పారిశ్రామిక శిక్షణాసంస్థ కాకినాడలో ప్రవేశమునకు దరఖాస్తులు పెట్టుకొనుటకు అర్హులు అదే విధముగా రాష్ట్రపు తెలంగాణ ప్రాంతీయ నివాసులైనట్టివారు పారిశ్రామిక శిక్షణా సంస్థలు, హైద్రాబాద్, నిజామాబాద్ లలో ప్రవేశమునకు దరఖాస్తులు పెట్టుకొనుటకు అర్హులు. రెండు ప్రాంతములలోను దిగువ నుదాహరించిన ప్రకారము వివిధ వర్గములకు రిజర్వు చేయబడిన సీట్లు లభించును.

నిమ్న తరగతులు.	12½ శాతం
నిమ్న జాతులు.	5 శాతం
ఇతర బహిరంగ పోటీ.	82½ శాతం

స్కాలర్ షిప్పులు:- శిక్షణ ఉచితము సుమారు ¾ వంతు శిక్షణ అభ్యర్థులకు మరియు రిజర్వేషన్ బట్టి నిమ్నతరగతులకు 12½ శాతం నిమ్నజాతులకు 5 శాతం ప్రకారం నెలకు రు. 25/- స్కాలర్ షిప్ మంజూరీ చేయబడును. ప్రవేశము యివ్వబడే మాజీ సైనికులకు నెలకు రు. 40/- మరియు మాజీ సైనికుల పిల్లలకు రు. 25/- స్టైఫండ్ పోస్టువార్ రికన్‌స్ట్రక్షన్ ఫండ్‌నుండి యివ్వబడును.

ప్రతి దరఖాస్తువెంట దిగువ డాక్యుమెంట్లు జతపరుచ వలెను.

1. విద్యా యోగ్యతల సర్టిఫైడ్ కాపీ.
2. పరీక్షలో పొందిన మార్కుల మెమొరాండము యొక్క సర్టిఫైడ్ కాపీ.
3. వయస్సు రుజువు పరచునట్టి సర్టిఫైడ్ కాపీ.
4. నిమ్నతరగతులు, కొండజాతులకు సంబంధించినట్టి కమ్యూనిటీ సర్టిఫికెట్.
5. పుట్టుక సర్టిఫికెట్.
6. మాజీ సైనికులు లేక వారి పిల్లలు సంబంధించిన వర్గములవారు సరైన అధికారినుండి దరఖాస్తుపొంది జతపరుచ వలెను

దరఖాస్తులు సంబంధించిన ఇన్‌స్టిట్యూషన్స్ ప్రిన్సిపాల్స్‌కు మాత్రమే పంపించవలెను. అట్లుకాక యితర ఆఫీసర్లకు పంపిన దరఖాస్తులు మరియు అసంపూర్తి దరఖాస్తులు పూర్తిగా నిరాకరించబడును. పేర్కొనబడిన యోగ్యతలు గలిగియున్నట్టి మహిళలు కూడా దరఖాస్తులు పంపుటకు అర్హులు.

హైదరాబాద్ / హైద్రాబాద్ } డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఆంధ్రప్రదేశ్.

ధరల పెరుగుదలను అరికట్టాలి

జనసంఘ ప్రముఖుల అభ్యర్థన

హైద్రాబాద్, జూలై 17

వివిధ వస్తువుల ధరల పెరుగుదలను నిరోధించాలని కోరుతూ నెల రోజులుగా భారతీయ జన సంఘము నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమం నిన్నటితో ముగిసింది ఈ సందర్భంగా ప్రశాపగిర్జి కోఠీలో జరిగిన సభకు శ్రీ గోపాలరావు ఠాకూర్ అధ్యక్షత వహించారు సభకుముందు నగర ముఖ్యవీధుల గుండా సైకిళ్ళ ఊరేగింపు జరుపబడినది.

శ్రీ ఠాకూర్ చేసిన అధ్యక్ష ప్రసంగంలో కేంద్ర ప్రభుత్వం వస్తువుల ధరలను అదుపులో పెట్టటంలో తగినంతశ్రద్ధ తీసుకోలేదని పేర్కొంటూ యీ విషయంలో భారత ప్రభుత్వం ఇప్పుడు అనుసరిస్తున్న వైఖరిపట్ల తమ విచారాన్ని వ్యక్తం చేశారు. రెండవ పంచవర్ష ప్రణాళిక పూర్తికావస్తున్న సామాన్య మానవుని ఆర్థిక పరిస్థితి చక్కబడే సూచనలు కనపడటంలేదని ప్రజలకు ముఖ్యంగా కావలసిన తిండి, బట్ట, యిల్లులాంటి ప్రాథమిక అవసరాలను తీర్చటంలో ప్రభుత్వం కృతకృత్యం కాలేదని ఆయన అన్నారు. భారతీయ జనసంఘం ధరల విషయంలో ఉద్యమాన్ని నిర్వహించనిశ్చయించిందని ఆయన చెల్లడించారు. శ్రీయుతులు ఎ. లక్ష్మీనారాయిణ, జగన్‌లాల్ సభలో ప్రసంగించారు.

జన సంఘ నగర శాఖ తరపున ఒక రాయబారవర్గం రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్‌ను నిన్న కలుసుకొని ధరల పెరుగుదలను నిరోధించవలసిందని అభ్యర్థిస్తూ ఒక మెమొరాండాన్ని అందచేసింది. గవర్నర్ తనను కలుసుకొన్న రాయబారవర్గ సభ్యులు చెప్పిన విషయాలనువిని వాటిని పరిశీలించగలనని చెప్పినట్లు తెలుస్తున్నది.

ఈ రాయబార వర్గంలో శ్రీయుతులు ఎ. లక్ష్మీనారాయణ (రాష్ట్ర జన సంఘ కార్యవర్గ సభ్యుడు) డా॥ శర్మ (జిల్లా శాఖ కార్యదర్శి) వి. రామారావు, ఓంప్రకాశ్ (సంయుక్త కార్యదర్శులు) కలరు.

కాంగో పార్లమెంటు సమావేశం

64 గురు లుముంబా వర్గీయుల రాక

లియోపాల్డువిల్లి, జులై 17

కాంగో పార్లమెంటు సమావేశములో పాల్గొనడానికి స్టేన్లివిల్లినుండి 64 గురు లుముంబా అనుకూలవర్గం వారు ఇక్కడికివచ్చారు; కటియంబేలో రాష్ట్రప్రధాని అంటోని గిజెంగా గూడా పార్లమెంటు సమావేశంలో పాల్గొనడానికి రాగలడని ఆశింపబడుతున్నది.

—...

గూడూరు పంచాయతీ సమితి తృతీయ పంచవర్ష ప్రణాళిక

గూడూరు, జులై 17

గూడూరుపంచాయతీసమితి తృతీయ పంచవర్ష ప్రణాళికను రు.20,50,625 లు సమితి, గ్రామములలోని అభివృద్ధి కార్యక్రమములకు వినియోగించుటకు ఆమోదించెను. సమితి అధ్యక్షులు శ్రీబూరగడ్డ నిరంజనరావు బి.ఏ.ఎల్. ఎల్.బి స్థూలముగాప్రణాళికలగురించి సభ్యులకు విశదపరచిరి. బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీచిర్రావూరి నాగభూషణాచార్యులు బి. ఏ. బి. ఇ. డి. ప్రణాళికను విపులముగా సభ్యులకు చదివి వినిపించిరి. ఈప్రణాళికలో వ్యవసాయాభివృద్ధి, పశుపోషణక్రింద రు. 3,85,000 లు, నీటి వనరుల క్రింద 2,04,000 లు రహదారుల క్రింద రు. 4,18,000 లు కేటాయింపబడెను.

నల్లగొండ జిల్లా కలక్టర్ పరిషత్తు చైర్మెన్ పర్యటన

(మా. వి.)

నల్లగొండ, జూలై 17

నల్లగొండజిల్లా పరిషత్తు చైర్మెన్ శ్రీ జి యస్. రెడ్డి, జిల్లాకలక్టరు శ్రీ అల్లాయార్ ఖాన్ మరియు ఒక పంచాయతి అధ్యక్షుడు కలసిన ఒక బృందము పెదవూర, దేవరకొండ, చింతపల్లి పంచాయతి సమితులను సందర్శించారు. పెదవూర గ్రామములో జిల్లా కలక్టర్ జిల్లా పరిషత్ చైర్మెన్ సమితి ఉద్యోగ బృందంతో ప్రసంగిస్తూ వివిధ శాఖలవారిచేవివిధరంగాలలోసాధించిన అభివృద్ధిని గూర్చి తెలుసుకున్నారు. నర్సరీ పాఠశాలను దుస్తుల తయారు కేంద్రాన్ని సందర్శించారు. ఈ కేంద్రము సమితి ఆధిపత్యములో నడపబడుచున్నది.

జిల్లా కలక్టరు శ్రీ అల్లాయార్ ఖాన్ దేవరకొండ తాలూకాలోని "గిరిజానగర్" లంబాడీ గృహకాలనికి ప్రారంభోత్సవము చేశారు. ఈ కాలనిలంబాడీలకై సాంఘికసాంఘేమ శాఖవారిచేనిర్మించబడినది. ఇదేసందర్భములో ఏర్పాటు చేయబడిన సమావేశానికి జిల్లా పరిషత్ చైర్మెన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భములో లంబాడీల జానపద నృత్య ప్రదర్శన కూడ జరిగినది. లంబాడీలు తమ గృహాలను సున్నము, ఇటుకతో నిర్మించుకోవడము చాల సంతృప్తికరమైన విషయమని కలక్టర్, చైర్మెన్ అభిప్రాయ పడినారు. పిదప ఆర్.ఎ.సి ఐ. సెంటర్‌ను తిలకించినారు.

చింతపల్లి పంచాయతి సమితిలో ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు, మరియు విలేజ్ లెవల్ వర్కర్లసమావేశములో ప్రసంగిస్తూ పల్లెప్రాంతాల అభివృద్ధికి నిరంతరమైన కృషి చేయవలసిన బాధ్యత తమపై ఉన్నదని అభిప్రాయపడినారు. తీదేడు పంచాయతి కమిటీ కార్యాలయాన్ని మరియు కరువునివారణ పథకం క్రింద చేట్టబడిన తీదేడు పసునూరు రోడ్డును వీక్షించారు. గుడిపల్లి గ్రామములోని జిల్లా పరిషత్ స్కూల్‌లో 9 వ తరగతికి కలక్టర్ ప్రారంభోత్సవము చేశారు. ఈ స్కూల్‌కు అవసరమైన ఆదనపు రెండు రూమ్‌లను గుడిపల్లి గ్రామ ప్రజలు ప్రభుత్వపు సహాయము ఏమియు స్వీకరించకనే నిర్మించినారు. ఈ సందర్భములో కలక్టర్ మాట్లాడుతు, ఈ గ్రామస్తులు చేస్తున్నకృషికికృతజ్ఞతలు అందజేశారు. ఇతర గ్రామాలకు ఈ గ్రామము ఆదర్శవంతంగా ఉంటుందని వ్యక్తీకరించారు. జిల్లా పరిషత్ చెర్మెన్ శ్రీ జి.యస్. రెడ్డి ప్రసంగిస్తూ "మీ అభ్యున్నతికి మీరుచేసే కృషికి నా సహకారము అందజేయ బడగలదని హామీ నిచ్చారు. భీమనేపల్లి, గన్‌పల్లి గ్రామాలలో నూతన పాఠశాలభవనాలకు శంకుస్థాపన చేశారు. భీమనేపల్లిలో శ్రీ జి యస్. రెడ్డి. ప్రసంగిస్తూ గ్రామ ప్రజలు దారిద్ర్యము, నిరక్షరాస్యత, నిర్మూలన కొరకు ఒకరి కొకరు సహకరించు కోవాలన్నారు.

—

ఎలిజబత్ రాణితో శ్రీమతి విజయలక్ష్మి పండిట్ వీడ్కోలు సమావేశం

లండన్, జూలై 17

ఇచట భారత హైకమిష్నర్‌గా 7 సంవత్సరాలపాటు పనిచేసి త్వరలో స్వదేశానికి తిరిగి వెళ్ళనున్న శ్రీమతి విజయలక్ష్మీపండిట్ బకింగ్‌హాం ప్యాలెసులో ఎలిజబత్ రాణిని కడసారి కలిసింది. ఎలిజబత్ రాణి, ఆమెభర్త ఎడింబరో ప్రభువుతో విందు గుడుచుటకు శ్రీమతి కొంతసేపు అచటయుండింది.

ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి

కార్యవర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు

విజయవాడ, జూలై 17

ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి కార్యవర్గ సమావేశము ఈ మధ్యగుజరాతి మండల్, విజయవాడలో శ్రీ ప్రభాకర్ జీ అధ్యక్షతన జరిగినది.

తొలుత శ్రీ ఉమ్మెత్తల కేశవరావుగారు సర్వోదయ మండలి యొక్క పుట్టుపూర్వోత్తరములను సంక్షిప్తముగా సభ్యులకు నివేదించిరి.

ఈ క్రింది ఉప సమితులను గురించి చర్చించి నిర్ణయములు గైకొనబడెను.

శాంతి సేనామండలి ఆంధ్రప్రదేశ్‌లో శాంతి సేనామండలిని ఏర్పాటు చేయవలసినదిగా అఖిల భారత సర్వసేవా సంఘము కోరినవి. సంఘ ఆదేశానుసారము ప్రదేశమండలి శాంతి సైనికులందరిని సమావేశపరిచి అట్టి సమావేశములోనే శాంతి సేనామండలిని ఏర్పాటు చేయుటకు కార్యవర్గం నిర్ణయించినది

నవనిర్మాణ సమితి గ్రామదాన క్షేత్రములో నవనిర్మాణ కార్యక్రమము జరుపుటకై యిప్పటికి ప్రదేశములో ఒక నవనిర్మాణ సమితి, ప్రదేశ్ సర్వోదయ మండలి తరపున పని చేయుచున్నది. దానినిపునర్ నిర్మాణచేయుట గురించిపరిశీలించినపిదపఈనెల 25, 26 తేదీలలో పూనా రోడ్డులో ఖాదీ గ్రామోద్యోగ్ గ్రామస్వరాజ్య సమితి సమావేశం జరుగనున్నది కాబట్టి ఆ సమావేశము యొక్క నిర్ణయములను దృష్టిలో పెట్టుకొని నవనిర్మాణ సమితిని పునర్ నిర్మాణము చేయవలయునని తీర్మానించబడినది.

సర్వోదయ యువజన మండలి ప్రదేశములో ఒక సర్వోదయ యువజన మండలి యేర్పాటు చేయవలయునా లేదా అనే విషయముపై సమావేశము విశదముగా చర్చించిన మీదట, సర్వోదయ ఉద్యమానికి లోక సేవకుడే పునాది అనియు, అట్టి లోక సేవకులలో యువజనులనుండి వృద్ధుల వరకు చేరవచ్చును కాబట్టి ప్రత్యేకముగా సర్వోదయ యువజన మండలి వుండనవసరము లేదని నిశ్చయించడమైనది.

నవీన విద్యా సమితి మొత్తం సర్వోదయ సంస్థల కార్యక్రమములు నవీన విద్యా విధాన ప్రాతిపదికపై నిర్వహింప బడవలయునని వినోబాజీ ఆశాంచు చున్నారు. గ్రామదాన గ్రామస్వరాజ్య క్షేత్రములలో నవీన విద్యను అమలులో పెట్టుటకు ప్రదేశ్ ప్రభుత్వము అమలు పరుచుచున్న నవీన విద్యా పద్ధతినిపరిశీలించి ప్రభుత్వమువకు సముచిత సలహాలను ఇవ్వడానికై ప్రదేశ్ సర్వోదయ మండలి తరపున నవీన విద్యా సమితిని యీ క్రింది సభ్యులతో యేర్పాటు చేయుటకు సమావేశములో తీర్మానించబడినది.

లింగంరాజగోపాల్ రావు, ఆనంద రావు(సంయోజకులు), గోపాల్ రావు ఎర్రోటే, శ్రీమతి దమయంతి, శ్రీమతి ఆర్. కె. అనంతలక్ష్మి (సభ్యులు).

కృషిగోసేవా సమితి: గోపాలక్ గోపోషణ కార్యక్రమాలను సక్రమముగా దేశములో అమలుపెట్టు నిమిత్తమై అఖిల భారత సర్వ సేవా సంఘము కృషి గోసేవా సమితిని శ్రీ యు.యన్. ధేబర్ భాయి అధ్యక్షతలో యేర్పాటుచేసి ప్రదేశాలలో గూడ ప్రదేశ్ స్థాయిలో కృషి గోసేవా సమితులను యేర్పాటుచేయవలసినదిగా కోరియుండెను. సర్వసేవా సంఘ సూచనానుసారము సమావేశములో చర్చించి యీ క్రింది సభ్యులతో కృషి గోసేవాసమితినిఏర్పాటు చేయుటకు నిశ్చయించ బడినది.

లోవన్‌బాన్ మదన్ సంయోజకుడు, గాంజీ మాణిక్యరావు, ముట్టి లక్ష్మీనారాయణ. గెడ్డం సన్యాసి రావు, ముత్యాలరాజా, కె. కోదండ రాంరెడ్డి, శ్రీమతి సంగెం లక్ష్మీ బాయి (సభ్యులు) తెలంగాణలోమద్య నిషేధము అమలు పరిచే విషయంలో సమావేశము సమగ్రముగా చర్చించి యీ క్రింది విధముగా తీర్మానము చేయబడినది.

భారత రాజ్యాంగం, కాంగ్రెసు పార్టీ, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్లానింగ్ సంఘం, అందరుగూడా మద్యనిషేధ కార్యక్రమము అమలు జరుగాలని అంగీకరించినారు. కాని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మద్యనిషేధం చట్టాన్ని తెలంగాణ ప్రాంతానికి విస్తరింపచేయటానికి నిశ్చితమైన చర్యలు గైకొనకపోవడము విచారకరమైన విషయం. ప్రభుత్వము శ్రీసాధు సుబ్రహ్మణ్యం గారికి ఇచ్చిన మాటనుగూడ నిలబెట్టుకోలేదు. ఇటీవల ప్లానింగ్ కమిషన్ వారు మద్యనిషేధ కార్యక్రమము అమలు పర్చే ప్రాంతాలలో ప్రభుత్వం రాబడికి తగిలేనష్టాన్ని భరిస్తామని రాష్ట్ర ప్రభుత్వాలకు హామీ యిచ్చినారు. అంతేకాదు, మద్యనిషేధ కార్యక్రమము అమలు సత్వరచర్యలు గైకొనుమనిగూడ రాష్ట్ర ప్రభుత్వాలను కోరినారు.

ఆంధ్రప్రదేశ్‌లోని 11 జిల్లాలో మద్యనిషేధము అమల్లో వుండగా ఒక్క తెలంగాణా ప్రాంతములో లేకపోవడము కడుపులో పుండుగా తయారైనది.

ఈ సర్వోదయ మండలి కార్యవర్గ సమావేశము తెలంగాణా ప్రాంతములో మద్యనిషేధము అమలు జరిగితే దానివల్ల కలిగే పరిణామాలను కూలంకషముగా పరిశీలించి, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము తక్షణమే మద్యనిషేధ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రాంతములో అమలు పరచటానికి సంబంధించిన విధానాన్ని సుస్పష్టం చెయ్యాలని కోరుచున్నది. మహాత్మాగాంధీ 92 వ జయంతినాటికి అనగా 1961 అక్టోబరు 2 వ తేదీ నాటికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పై విధంగా ప్రకటించని పక్షములో సర్వోదయమండలి గైకొనవలసిన చర్యలను నిర్ధారించుటకై సర్వశ్రీ ప్రభాకర్ జీ, సాధు సుబ్రహ్మణ్యం, ఉమ్మెత్తల కేశవరావుగార్లకు అధికార మివ్వడమైనది.

తెలంగాణాలోసర్వోదయ మండలి ప్రారంభించే మద్యనిషేధ ఉద్యమాన్ని గమనించి పైకమిటీవారు నిర్ణయించే కార్యక్రమముల నిర్వహణలో పాల్గొని వారిని జయప్రద మొనరించవలసినదిగా సర్వోదయ కార్యకర్తలను మద్యనిషేధ అభిమానులను యీ సమావేశము కోరుచున్నది.

సర్వసేవాసంఘ ఆదేశాను సారము నిధి సేకరణ: అఖిల భారతసర్వసేవా సంఘము తమ పరిపత్రములో నిధి సేకరణ గురించి తెలిపిన విషయములపై చర్చించి మన ప్రదేశములో గూడ నిధి సేకరించుటకు సర్వోదయ మండలి కార్యవర్గ సమావేశము అంగీకరించినది. ఈవిషయముపై తగు నిర్ణయములు యోజనతో తయ్యారు చేయుటకు శ్రీరాఘవన్ గారిని కోరడమైనది.

సదాశివపేటలో కంబళ్ళనేత కేంద్రం

సమితి బ్లాక్ స్థాయీ సంఘ నిర్ణయం

సదాశివపేట, జూలై 17

సదాశివపేట పంచాయత్ సమితి 2 వ స్థాయీసంఘ నిర్ణయానుసారం సదాశివపేటలో కంబళ్ళను నేయునట్టి శిక్షణ-ఉత్పత్తి కేంద్రమారంభింపబడగలదు. సదాశివపేట పంచాయత్ సమితిబ్లాకును పారిశ్రామిక మొనర్చుటకున్న అవకాశాలను కూడ యీ సంఘం పరిశీలించింది.

పై కేంద్రంలో 31 మందికి శిక్షణావకాశము కల్పించబడుతుంది. శిక్షణ పొందువారికి ఒక్కొక్కరికి 80 రూపాయలు స్టయిపెండు కూడ యివ్వబడును.

గిర్మూర్, అలియా, తోగర్‌పల్లి గ్రామాల్లో గ్రామీణ గృహ పథకం మాస్టర్ ప్లాన్‌ను అమలు పరుచుటకై స్థాయీ సంఘం ఒక్కొక్క గ్రామానికి రు. 20 వేలు మంజూరు చేసింది.

ప్రకటన

సమస్త జనులకు తెలియజేయునది యేమనగా నా పెద్దకొడుకు పాపయ్య, చిన్న కొడుకు మైనరు చంద్రయ్య అవిభక్త కుటుంబీకులు పెద్దవాడగు పాపయ్య మైనరు అయిన చంద్రయ్యను నష్టపెట్టదలంచి యింటిలోవున్న యిత్తడి, ఫర్నిచర్, బట్టలు, సామానులు మేము లేని సమయములో తీసుకపోయినాడు. చరస్థిరాస్తులు విక్రయించుటకు, తాకట్టు పెట్టుటకు గాని నిశ్చయించినాడు. కావున మాకు వుండబడే చరస్థిరాస్తులు యెవరేకాని కొనవద్దు, తాకట్టు పెట్టుకోవద్దు. దీనికి విరుద్ధముగా ప్రవర్తించినచో చట్టప్రకారం నష్టం పొందగలరు. మైనరుఅగు చంద్రయ్య నా అధీనములో వున్నాడు.

ఇట్లు తల్లి
కొండవర్ధనమ్మ,
భౌజె వెంకటేశం,
గ్రామము సిద్ధిపేట, తా॥ సిద్ధిపేట.

ఆంధ్రప్రదేశ్ నాయిబ్రాహ్మణ సభ తరపున డాక్టర్ లక్ష్మీ నర్సయ్య (చెయిర్‌మన్ జిల్లాపరిషత్తు హైద్రాబాదు) అధ్యక్షతన 20 జులై సాయంత్రము 4 గంటలకు వైశ్యభవన్ (పీల్ ఖానా)లో బీద విద్యార్థులకు, విద్యార్థినులకు పాఠ్యగ్రంథములు, బీద కుటుంబీకులకు వృత్తిపరికరముల పంపిణీ జరుగుతుంది.

'శాంత' వయస్సు వచ్చిన పిల్ల! తండ్రి మరణా నంతరం ముఠా నాయకుడు "దయానిధి" వలలో చిక్కిన "శాంత" ఎలా తప్పించుకుని లాయరు "శ్రీనివాసరావు" ఇంట్లో ఎలా ప్రవేశించిందో, తరువాత ఆమె జీవితములో ఎలాంటి అవాంతరాలు వచ్చినవో: శాంతి కళా ఫిల్మ్స్ వారి మహోజ్వల చిత్రం:

శాంత

లో నేడే చూడండి!

కా ఎన్. టి. రామారావు, అంజలిదేవి, గుమ్మడి, కృష్ణకుమారి, చలం, రేలంగి, గిరిజ, సూర్యకాంతం.

సాగర్ - హైద్రాబాద్. ఆటలు: 2.30, 6-00, 9-30

ప్యారడైజ్ - సికింద్రాబాద్ ఆటలు: 6-00, 9-30

రాజరాజేశ్వరి అశోక్ వరంగల్. నిజామాబాద్.

—ఈస్టు ఇండియా విడుదల.

టెండర్ నోటీసు

హైద్రాబాద్ లోని (తహిర్ విల్లా) బంగ్లాను కూలగొట్టి సామగ్రిని అసలు బంగ్లా నిర్మించు స్థలమునకు తర్లించుటకుగాను సీల్డు టెండరు మేనేజరు, సెంట్రల్ ప్రాపర్టీ కార్పొరేషన్‌కు 28-7-1961 సా॥ 4-00 గం॥ వరకు అందజేయవలెను. టెండర్ షెడ్యూలు మరియు ప్లాను నకలు ఈ కార్యాలయమునుండి పొందవచ్చును.

సెంట్రల్ ప్రాపర్టీ కార్పొరేషన్,
లిబర్టీరోడ్, హిమాయత్‌నగర్,
హైద్రాబాద్ (ఆం.ప్ర.)
[Bahar]

కుట్టు మిషనులు సున్నితముగా పనిచేయుటకు

ఎన్. ఎల్. బ్రాండ్

కుట్టు మిషన్ ఆయిల్

ఉపయోగించండి

నథూలాల్ జీవద్ద లభించును.
గన్‌ఫౌండ్రి, నిజాంపాహిరోడ్, హైద్రాబాద్.
మరియు
మహాత్మాగాంధీ రోడ్ మరియు రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.
(A. A.)

సేవా సౌలభ్యముల సహాయార్థము

హైద్రాబాద్ లయన్స్ క్లబ్

సమర్పించుచున్న

సితార్ కార్యక్రమం

(పండిత్ రవిశంకర్)

29-7-1961 శనివారము సా॥ 9-15 గం॥

సరోజినీదేవి హాల్

రామ్‌కోట్, — హైద్రాబాద్.

ప్రవేశ రుసుము: రు. 10/-, 7/-, 5/-, 3/-

ప్రభాత్ టాకీస్ వద్ద టికెట్లు లభించును. ఫోన్: 34548.
[Bahar]

10 వ సంయుక్త వారం!

సుబ్రాసు సినీ లేబరేటరీ సమర్పించు జూపిటర్స్:

కత్తిపట్టినవైతు

రాహత్ - ముషీరాబాద్. విజయలక్ష్మి - అమీర్‌పేట్.

ఆటలు: 6-00 మరియు 9-30 గం.

మరియు తీరంధాజ్ - కరీంనగర్. నాగేశ్వర్ - కొత్తగూడెం.

Nima. —అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

ఇంపైన 4 వ సంయుక్త వారం!

బి. ఆర్. ఫిల్మ్స్ వారి:



కానూన్

తా: అశోక్‌కుమార్, రాజేంద్రకుమార్, నందా, జీవన్, మహమూద్.

జమ్ ఉద్ (పూర్తి ఎయిర్‌కండిషన్డు థియేటర్) హైద్రాబాద్. నేడు 3 ఆటలు: 3-30, 6 30 9-30. ఆదివారం ఉదయం 12-30 గం॥ ప్రత్యేకఆట.

అజంతా సికింద్రాబాద్ నేడు 2 ఆటలు: 6-30, 9-30 శుక్ర, శని, ఆదివారములలో 3-30 గం॥ మ్యాట్నీ.

కాంప్లిమెంటరీలు చెల్లనేరవు.

—మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

21-7-61 సా॥ 3-30 నుండి ప్రారంభం!

శాస్త్రీయమైన సంగీతముగల చిత్రము

రాజన్ ఫిల్మ్స్ సమర్పించు

తేల్ మాలిష్ బూట్ పాలిష్

తా॥ షేక్‌ముక్తార్, కుమ్ కుమ్, చంద్రశేఖర్, మదన్‌పురి, ఆగ.

సంగీతం: చిత్రగుప్త. దర్శకత్వం: రమణ్‌జే.

అశోక్ - హైద్రాబాద్ మనోహర్ - సిక